# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 15-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:222 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## ఖమ్మం గురుకులంలో దారుణం

ఖమ్మం జిల్లాలోని ఓ గురుకుల పాఠశాలలో దారుణ ఘటన జరిగింది. తొమ్మిదో తరగతి విద్యార్థిపై మూడేళ్లుగా లైంగిక దాడికి పాల్పడుతున్నాడన్న ఆరోపణలతో పోక్సో కేసు నమోదవడంతో, సదరు ఉపాధ్యాయుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన కొణిజర్ల మండల పరిధిలో సోమవారం వెలుగుచూసింది.

## బీసీలకు అన్యాయం జరిగింది

### జీవో.9కి రాజ్యాంగబద్ధత ఉంది: ఆర్. కృష్ణయ్య

హైదరాబాద్,అక్టోబర్14,(నిజం చెపుతాం)



బీసీ సంఘాల నేతలు మంగళవారం నాడు తెలంగాణ జన సమితి కార్యాలయానికి వెళ్లారు. బీసీ సంఘాల నేతలు ఈ నెల 18న నిర్వహించే బీసీ బంద్ కు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టు స్టే ఇచ్చి నోటికాడి ముద్దను లాక్కుందని ధ్వజమెత్తారు.

## శబరిమల బంగారం మాయం కేసులో సంచలనం

- దాతల పేర్లను కప్పిపెట్టి తానే విరాళమిచ్చినట్లు ప్రచారం
- స్వామి వారికి చెందిన 4.5 కిలోల బంగారం మాయం

అక్టోబర్14,(నిజం చెపుతాం)



శబరిమల ఆలయంలో బంగారం చోరీ వ్యవహారంలో సంచలన విషయాలు బయటపడుతున్నాయి. ఆలయ సన్నిధానంలో గర్భగుడి, ద్వార పాలక విగ్రహాలకు బంగారు తాపడం పనులలో ఏకంగా 4.5 కిలోల బంగారం మాయం కావడం దేశవ్యాప్తంగా అయ్యప్ప భక్తులను కలవరపరిచింది.

## గూగుల్ ఏఐ హబ్ బలమైన శక్తిగా మారుద్ది

### గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం

- విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటు
- సుమారు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి
- భారత్‌లో ఇదే గూగుల్ అతిపెద్ద పెట్టుబడి
- 'వికసిత భారత్'కు ఇది ఊతమిస్తుందన్న ప్రధాని
- అదానీకానెక్స్, ఎయిర్‌టెల్‌తో కలిసి నిర్మాణం



అమరావతి,అక్టోబర్14,(నిజం చెపుతాం)

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో టెక్ దిగ్గజం గూగుల్ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది 'వికసిత భారత్' నిర్మాణ దార్శనికతకు అనుగుణంగా ఉందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టుపై గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో చేసిన పోస్టుకు ప్రధాని మోదీ మంగళవారం బదులిచ్చారు."చైతన్యవంతమైన నగరం విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్ ప్రారంభించడం పట్ల చాలా సంతోషంగా ఉంది" అని ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. గిగావాట్-స్థాయి డేటా సెంటర్ మౌలిక సదుపాయాలతో కూడిన ఈ భారీ పెట్టుబడి, సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకురావడంలో శక్తివంతమైన చోదకశక్తిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది 'అందరికీ ఏఐ'ని అందిస్తుందని, పౌరులకు అత్యాధునిక సాధనాలను అందుబాటులోకి తెస్తుందని తెలిపారు. తద్వారా మన డిజిటల్ ఆర్థిక వ్యవస్థ బలోపేతమై, ప్రపంచ టెక్నాలజీ లీడర్‌గా భారత్ స్థానం సుస్థిరమవుతుందని ప్రధాని మోదీ అన్నారు.ం




## ఈపీఎఫ్ఓ శుభవార్త

- పీఎఫ్ నిధిలో 100 శాతం వరకు ఉపసంహరించుకునేలా నిబంధనల సరళీకరణ
- 13 సంక్లిష్ట నిబంధనలను ఒకే నిబంధన కింద క్రమబద్ధీకరణ
- చదువుకు పదిసార్లు, వివాహం కోసం 5సార్లు వరకు పాక్షిక ఉపసంహరణకు వెసులుబాటు

న్యూఢిల్లీ,అక్టోబర్14,(నిజం చెపు)తాం)

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ఉద్యోగులకు ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. పీఎఫ్ పాక్షిక ఉపసంహరణ విషయంలో నిబంధనలను సరళతరం చేయడానికి సిద్ధమైంది. దీనిలో భాగంగా పీఎఫ్ నిధిలో ఉపసంహరించుకోగల బ్యాలెన్స్‌లో 100 శాతం వరకు తీసుకోవచ్చు.కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ నేతృత్వంలో సమావేశమైన ఈపీఎఫ్ఓ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ఈ మేరకు నిర్ణయాలు తీసుకుంది.



## రైల్వే ప్రయాణికులకు కేంద్రం గుడ్ న్యూస్

- దీపావళి, ఛత్ పూజ కోసం ప్రత్యేక రైళ్లు
- ప్రధాని మోదీ నాయకత్వంలో రైల్వేలో చారిత్రాత్మక మార్పులు
- 11 ఏళ్లలో 35,000 కి.మీ. కొత్త ట్రాకులు, 99% విద్యుదీకరణ పూర్తి

పండగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భారతీయ రైల్వే కీలక ప్రకటన చేసింది. దీపావళి, ఛత్ పూజ పండగల కోసం దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 12,000కు పైగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

## మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ

- అగ్రనేత వేణుగోపాల్ లొంగుబాటు
- పోలీసులకు లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు వేణుగోపాల్ రావు
- ఆయనతో పాటు మరో 60 మంది కూడా లొంగుబాటు



అక్టోబర్14,(నిజం చెపుతాం)

మావోయిస్టు పార్టీకి అత్యంత కీలకమైన కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరోలో సభ్యుడిగా ఉన్న అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ పోలీసులకు లొంగిపోయారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఆయన తన అనుచరులు 60 మందితో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ పరిణామం మావోయిస్టు ఉద్యమానికి ఊహించని షాక్‌గా విశ్లేషకులు భావిస్తున్నారు.గత కొంతకాలంగా పార్టీ అనుసరిస్తున్న విధానాలతో వేణుగోపాల్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. విప్లవోద్యమాన్ని విజయవంతం చేయాలంటే ప్రజల్లోకి బహిరంగంగా వెళ్లడమే సరైన మార్గమని ఆయన భావించినట్లు సమాచారం. ఇదే విషయంపై పార్టీకి ఆయన రాసిన ఓ లేఖ తీవ్ర కలకలం రేపింది.



## గాజా శాంతిపై ట్రంప్‌ను పొగిడిన మోదీ

- గాజా శాంతి యత్నాలపై ట్రంప్‌ను ప్రశంసించిన ప్రధాని మోదీ
- భారత్‌పై ట్రంప్ వ్యాఖ్యల విషయంలో మోదీ మౌనంపై కాంగ్రెస్ విమర్శ
- 'ఆపరేషన్ సిందూర్'ను టారిఫ్‌లతో ఆపానన్న ట్రంప్

న్యూఢిల్లీ,అక్టోబర్14,(నిజం చెపు)తాం)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ వైఖరిపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. ఒకవైపు గాజాలో శాంతి యత్నాల కోసం ట్రంప్‌ను ప్రశంసిస్తూ, మరోవైపు భారత్‌పై ఆయన చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలపై మౌనంగా ఉండటం ఏమిటని ప్రశ్నించింది.

## తెలంగాణలో మారనున్న ఇంటర్ పరీక్షల షెడ్యూల్

- ఈసారి ఫిబ్రవరి చివరిలోనే ఇంటర్ వార్షిక పరీక్షలు
- జేఈఈ, నీట్ ప్రిపరేషన్‌కు సమయం ఇచ్చేలా ప్రణాళిక
- ప్రభుత్వ ఆమోదం కోసం రెండు షెడ్యూళ్లు పంపిన బోర్డు



హైదరాబాద్,అక్టోబర్14,(నిజం చెపుతాం)

తెలంగాణ ఇంటర్ విద్యార్థులకు ఇది ముఖ్యమైన వార్త. రాష్ట్రంలో వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను మార్చేందుకు ఇంటర్ బోర్డు సిద్ధమైంది. జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు విద్యార్థులకు తగిన సమయం ఇచ్చే లక్ష్యంతో, ఈసారి ఫిబ్రవరి చివరి వారం నుంచే పరీక్షలు ప్రారంభించాలని భావిస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ ఆమోదం కోసం దస్త్రాన్ని పంపింది.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, 2026 ఫిబ్రవరి 23 లేదా 25వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభించేందుకు వీలుగా రెండు వేర్వేరు టైం టేబుళ్లను రూపొందించి, ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిసింది.



## విశాఖలో భారీగా రివికోల్డ్ దగ్గుమందు స్వాధీనం

- మధురవాడలోని కిర్బి లైఫ్ సైన్సెస్ మెడికల్ ఏజెన్సీలో భారీగా నిషేదిత దగ్గు మందు సీసాలు

అమరావతి,అక్టోబర్14,(నిజం చెపు)తాం)

విశాఖపట్నంలో నిషేధిత రివికోల్డ్ కాఫ్ సిరప్‌ను భారీగా స్వాధీనం చేసుకున్నారు. మర్రిపాలెం ప్రాంతంలోని కిర్బి లైఫ్ సైన్సెస్ మెడికల్ ఏజెన్సీ వద్ద డ్రగ్స్ కంట్రోల్ అధికారులతో కలిసి విశాఖ పోలీసులు దాడులు నిర్వహించి, సుమారు రూ.4.5 లక్షల విలువైన 5,900 సిరప్‌లను స్వాధీనం చేసుకున్నారు.


## మద్యం పాలసీలో జోక్యం చేసుకోలేం

- రాష్ట్ర మద్యం పాలసీపై మధ్యంతర ఉత్తర్వులకు హైకోర్టు నిరాకరణ
- ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టీకరణ

### ఎక్సైజ్ శాఖకు నోటీసుల జారీ.. విచారణ నవంబర్ 3కి వాయిదా

హైదరాబాద్,అక్టోబర్14,
(నిజం చెపుతాం)

తెలంగాణలో 2025%-%27 సంవత్సరాలకు గాను ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్యం పాలసీ విషయంలో జోక్యం చేసుకునేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, ఇందులో న్యాయస్థానం జోక్యం చేసుకోలేదని స్పష్టం చేసింది. మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలన్న అభ్యర్థనను తోసిపుచ్చింది.



## ఐరాసలో పాకిస్థాన్‌పై విరుచుకుపడిన భారత్

### బాలల హక్కుల ఉల్లంఘన, సీమాంతర ఉగ్రవాదంపై గట్టిగా నిలదీత

అక్టోబర్14,(నిజం చెపుతాం)




ఐక్యరాజ్యసమితి వేదికగా పాకిస్థాన్‌పై భారత్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, బాలల హక్కులను పాకిస్థాన్ ఘోరంగా ఉల్లంఘిస్తోందని మండిపడింది. ఉగ్రవాదులను ఏరివేసేందుకు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో తాము చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను భారత్ గట్టిగా సమర్థించుకుంది. ఇది తమ ప్రజలను, ముఖ్యంగా పిల్లలను కాపాడుకోవడానికి తీసుకున్న చట్టబద్ధమైన చర్య అని స్పష్టం చేసింది.ఐక్యరాజ్యసమితి 80వ సర్వసభ్య సమావేశంలో భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో సభ్యుడిగా ఉన్న బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే మాట్లాడారుబాలల హక్కుల ఉల్లంఘనలో పాకిస్థాన్ ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన దేశాల్లో ఒకటిగా ఉందని ఆయన విమర్శించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బలరాం జాదవ్



నేరడిగొండ అక్టోబర్ 14(నిజం చెపుతాం ప్రతినిధి):ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం వడూర్ గ్రామానికి చెందిన యువకుడు కడారి వినోద్ ఆదివారం ఆత్మత్య చేసుకొని చనిపోయారనే విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్, వడూర్ గ్రామానికి వెళ్లి, వృతుని తండ్రి కడారి రవి తో పాటు వారి కుటుంబ సభ్యులను వినోద్ వృతి కి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎదిగిన కొడుకు చనిపోయినందుకు అందరికి కూడా చాలా బాధగా ఉందన్నారు. ధైర్యంతో ఉండాలి అని కుటుంబ సభ్యులను ఓదార్చారు. బలిరామ్ జాదవ్ వెంట నేరడిగొండ, మరియు వడూర్ గ్రామస్తులు ఉన్నారు.

# గాలికుంటూ నివారణకు ఉచిత టీకాలు

తలమడుగు అక్టోబర్ 14 ( నిజం చెపుతాం ప్రతినిధి ): ప్రభుత్వం అందించే ఉచిత గాలికుంటూ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిణి లావణ్య తెలిపారు ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ పాడి రైతులకు అధిక నష్టం చేకూర్చే గాలికుంటు వ్యాధిపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు పశువులకు గాలికుంటూ వ్యాధి రాకుండా ముందస్తు చర్యలో భాగంగా ఈ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని మండల వ్యాప్తంగా ఉన్న పశువులకు వ్యాధి నివారణ చర్యలో భాగంగా జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లో నెల రోజుల పాటు ఈ గలీకుంటూ నివారణ టీకాల కార్యక్రమం జరుగుతుంది అని అందులో భాగంగా బుధవారం పల్లీబి పల్లీకే గ్రామాలల్లో ఈ గలీకుంటూ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి



ఇచ్చోడ అక్టోబర్ 14,ఆ(నిజం చెపుతాం): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు ఇచ్చోడ మండల కేంద్రంలో సిరికొండ బస్టాండ్ ప్రాంతంలో మంగళవారం సిపిఆర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో13నుండి అక్టోబర్,17వరకు సిపిఆర్ పై అవగాహన సదస్సులు జరుగునున్నాయనితెలిపారు. సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని తెలియజేయడం జరిగింది. అలాగే కార్డియో ఫుల్ మొనరి సర్వీసెస్ స్టేషన్, రెస్క్యూ బ్రీతింగ్ (సిపిఆర్)ను ఏ విధంగా చేయాలో చేసి చూపించారు.గడిచిన కొన్ని సంవత్సరాల నుంచి చాలామంది గుండె జబ్బులు బారిన పడుతున్నారు. అలాగే ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగిన వారికి సిపిఆర్ చాలా కీలకంగా ఉంటుంది సిపిఆర్ చేసినట్లయితే అలాంటి వారు తొందరగా కోలుకునే అవకాశం ఉంటుందని ఇచ్చోడ పిహెచ్ సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ వివరించారు.ఈ కార్యక్రమంలో రాథోడ్ కైలాస్, సుభాష్ హెల్త్ అసిస్టెంట్ పద్మ ఏఎన్ఎం,ఆశ, కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు ధీటుగా విద్యా బోధన





**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 14 (నిజం చెపుతాం) జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రైవేటు బడులకు ధీటుగా నాణ్యమైన విద్యాబోధన అందుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ (జి) మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలించారు. తరగతి గదులను పరిశీలిస్తూ విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడారు. విద్యార్థులు యూనిఫార్మ్‌లు, నోటుబుక్లు, పాఠ్యపుస్తకాలు అందుకున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఉపాధ్యాయుల దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ప్పటివరకు పూర్తయిన సిలబస్‌పై సమీక్ష చేశారు. సామాన్య శాస్త్ర పాఠానికి సంబంధించిన పటాలను బోర్డుపై గీయించి, విద్యార్థుల అవగాహన స్థాయిని అంచనా వేశారు.బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు. పరీక్షలపై భయపడకుండా స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.పదవ తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో కీలక మలుపని, క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉన్నత స్థానాలను సాధించవచ్చు అని కలెక్టర్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. విద్యార్థుల హాజరు శాతం, సిలబస్ పురోగతి, బోధన నాణ్యతపై వివరాలు కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూర్తి హాజరు నమోదు కావాలని ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక ప్రణాళికలతో వారిని మెరుగుపరచాలని సూచించారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో నేర్చుకునేలా చూడాలని అన్నారు. సిలబస్‌ను నిర్ణీత సమయంలో పూర్తి చేయడంతో పాటు, పునరావృత పరీక్షల ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేయాలని సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థిని ప్లక్ష్య స్వయంగా వేసిన కలెక్టర్ చిత్రపటాన్ని అందించగా, ఆమె ప్రతిభను కలెక్టర్ అభినందించారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. భోజన్న, మండల ప్రత్యేక అధికారి అంజి ప్రసాద్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ పుష్పలత, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంట అమ్మకానికి వచ్చిన ఇంకా పూర్తికాని ఆన్లైన్



నేరడిగొండ అక్టోబర్ 14(నిజం చెపుతాం ప్రతినిధి):అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం కుమారి గ్రామపంచాయతీలో గల కుప్టి కుమారి, గాజిలి, గాంధారి,ముల్కల్వాడు,రాయపూర్ శివారాలు గల పంటలు ఇంకా ఆన్లైన్ కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతమున్న ఏఈఓ రాథోడ్ వినోద్ ప్రమోషన్ పై వెళ్లడంతో పంటలను ఆన్లైన్ చేయడంలో ఆలస్యమైంది. ప్రస్తుతము కొందరి రైతుల పంటలను ఆన్లైన్ చేసినప్పటికీ ఇంకా 50% రైతుల పంటలను ఆన్లైన్ చేయవలసి ఉంది. ఇప్పటికే రైతులు అకాల వర్షాలతో నష్టాల్లో ఉండడంతో రైతుల వద్ద డబ్బులు లేక కొందరు రైతులు సోయా పంటను ప్రవేట్ మార్కెట్లో 4300 రు. అమ్ముకుంటున్నారు. ప్రస్తుత వ్యవసాయ మార్కెట్ రేటు 5328 రు. ఉండగా రైతులు నష్టపోకుండా పంటలను ఆన్లైన్ చేస్తే వ్యవసాయ మార్కెట్లో అమ్మడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులను కోరుతున్నారు. దీపావళికి సోయాబీన్ మరియు పత్తి పంట వ్యవసాయ మార్కెట్ త్వరలోనే కొనుగోలు చేయనున్న విషయం తెలిసిందే. నేరడిగొండ ఏవో కృష్ణవేణి అధికారికి, నిజం చెపుతాం న్యూస్, ప్రతినిధి: రైతుల సమస్యను తెలపడంతో ఏవో కృష్ణవేణి మాట్లాడుతూ మూడు రోజుల్లో ఏ ఈ ఓ ని నియమించి పంటలను ఆన్లైన్ చేస్తామని రైతులు ఎవరు కూడా ప్రైవేట్ మార్కెట్ కి వెళ్లి నష్టపోవద్దని త్వరలోనే వ్యవసాయ మార్కెట్లో పంటలను అమ్ముకోవాలని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం

**- ఇచ్చోడ మండల కేంద్రనికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్**



ఇచ్చోడ అక్టోబర్ 14,(నిజం చెపుతాం) :ఆదిలాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుల నియామకం కోసం ఏఐసీసీ ,పీసీసీ పరిశీలకులు బోథ్ నియోజకవర్గానికి వస్తున్నారు. కావున బుధవారం ఉదయం 9:30 గంటలకు ఇచ్చోడ మండల కేంద్రంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేశారు. బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ మాట్లాడుతూ,ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలని ఆయన అన్నారు.

# భోగి పండగతో దండారి ఉత్సవాలు ప్రారంభం



బజార్హత్నూర్ అక్టోబర్ 14,(నిజం చెపుతాం): మండల కేంద్రంలోనీ ఆదివాసీ గోండులు దండారీ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. దీపావళి పండగకు , 9 రోజుల ముందు నుంచి ఆదివాసీ గోండులు, కొలాం గిరిజనులు సంస్కృతి, సంప్రదాయంగా భోగి పండగతో దండారీ ఉత్సవాలు మొదలు పెడుతారు. మంగళవారం బజార్హత్నూర్ మండలంలోని అనంతపూర్ గ్రామానికి చెందిన గోండులు బోగి పండుగ చేసి దండారీ ఉత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పటేల్ హిరాలాల్, మహాజన్ భీంరావ్, దేవరి జంగు, సిడాం మనిక్ రావ్ గ్రామస్థులు ఉన్నారు.

# బోథ్ ముద్దుబిడ్డ ఏడిసిసి సీఈవోగా సూర్యప్రకాష్



నేరడిగొండ అక్టోబర్ 14( నిజం చెపుతాం ప్రతినిది ) బోథ్ ముద్దుబిడ్డ సూర్యప్రకాష్ అంచెలు అంచేలుగా ఎదుగుతూ ఇప్పుడు ఆదిలాబాద్ జిల్లా కోఆపరేటివ్ సహకార బ్యాంక్ సీఈవో గా పదోన్నతి పొందిన శుభ సందర్భంగా కాంగ్రెస్ బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, ఆత్మ డైరెక్టర్ అబూద్, కాంగ్రెస్ పార్టీ మాజీ బ్లాక్ అధ్యక్షులు మేరుగు నర్సింహాదాస్ కలిసి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. అనంతరం బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి సీఈఓ గా ఎదిగినందుకు చాలా సంతోషంగా ఉందని బోథ్ ప్రజలకు గర్వకారణమని కొనియాడారు.

# కొత్తపేట్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ



జన్నారం,అక్టోబర్ 14,(నిజం చెపుతాం న్యూస్)మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కొత్తపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మంగళవారం మండల విద్యాధికారి ఎన్.విజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు,విద్యార్థుల ఆహార మెనూ,వంట గది,ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాబోధన,పిల్లల చదువు,క్రమశిక్షణ బాగుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బిక్కు,ఉపాధ్యాయురాలు సౌందర్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# అవగాహన కార్యక్రమం




నాగారం అక్టోబర్14.నిజం చెపుతాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాగారం ఆధ్వర్యంలో గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం సిపిఆర్ వారం సందర్భంగా మంగళవారం మోడల్ స్కూల్ పసునూరు, యందు డాక్టర్ హర్ష వర్ధన్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అయన మాట్లాడుతూ ప్రతి వంద మరణాల్లో పది మరణాలు ఆకస్మికంగా గుండె పోటుతో మరణిస్తున్నారని ఎవరైనా గుండె సమస్య తో మరణించినట్లయితే గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం సి పి ఆర్ ద్వారా బ్రతికించవచ్చునని తెలిపారు. ఎక్కువగా ఆహార అలవాట్లు, వ్యాయామం, శారీరక శ్రమ లేకపోవడం వలన గుండె పోటు వస్తుంది కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సామాజిక అరోగ్య అధికారి బిచ్చునాయక్, ఇంచార్జి ప్రిన్సిపాల్ బాలరాజు, పీహెచ్ఎన్ఓ అరుణ కుమారి, లక్ష్మి బాయి ,ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు,ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు

# ఇసుక లారీల వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని స్థానిక శాసనసభ్యులు

**- వేలాది లారీలు రోడ్డు మీద వెళుతుంటే సామాన్య ప్రజలకు దారేది రావులపల్లి రాంప్రసాద్**



భద్రాచలం అక్టోబర్ 14(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల, వెంకటాపురం,వాజేడు, దుమ్ముగూడెం,మండలాల్లో రోజు వేలాదిగా ఇసుక లారీలు తిరగటం వల్ల అసలు రోడ్లే లేకుండా పోయాయని.ప్రజా రవాణాకు ఆటంకం ఏర్పడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే కనీస పట్టించుకునే స్థితిలో లేని ఎమ్మెల్యే మనకు ఉన్నాడని.తక్షణ ఇసుక లారీలు నిలిపివేసి రోడ్లు బాగు చేసే కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టకపోతే ప్రజా పోరాటం తప్పదని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఆరోపించారు.స్థానికంగా ఐఏఎస్ ఆఫీసర్లు ఉన్నప్పటికీ ఇసుక లారీల వ్యవహారంపై నోరుమెదపకపోవడం విచిత్రంగాఉందని.కనీసం గర్భిణీలు బాలింతలుఅత్యవసరమైనటువంటి పేషెంట్లు భద్రాచలం ఆస్పత్రికి వద్దామంటే కూడా దారి లేకుండా ప్రాణాలు గాల్లో కలిసిపోతాయని భయంగా ఉన్నారని అన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న డైలీ వేస్ మరియు ఔట్సోర్సింగ్ కార్మికుల ధర్నాకు టీఎస్ యుటిఎఫ్ మద్దతు.

భద్రాచలం అక్టోబర్ 14 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఐటీడీఏ భద్రాచలం ఎదుట జరిగిన డైలీ వేస్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ 72 గంటల ధర్నా కార్యక్రమానికి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ పక్షాన పాల్గొని కార్మికులకు మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్ మాట్లాడుతూ డైలీ వేస్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యొక్క న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, జీవో నెంబర్ 64 మరియు 527 లను రద్దు చేయాలని, వర్కర్స్ అందరికీ టైం స్కేల్ ప్రకటించాలని, వర్కర్స్ అందర్నీ పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రతను కల్పించాలని, పెన్షన్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, ప్రమాదవశత్తు మరణించిన వారికి పది లక్షలు బీమా కల్పించాలని,అదనపు పని భారానికి అనుగుణంగా వర్కర్స్ ను నియమించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, మండల కార్యదర్శులు కే సైదులు, పి ఎస్ వి ప్రసాద్ బాబు, కరుణకుమార్ ,భాస్య శ్యాంసుందర్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు అనసూయ, పూర్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# గిరిజన సంక్షేమ శాఖ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ హాస్టల్ వర్కర్స్ చేస్తున్న సమ్మెకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

**- వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి**



భద్రాచలం అక్టోబర్ 14 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గత 33 రోజులుగా గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు బిఆర్ఎస్ భద్రాచలం మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది.ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏ వర్గం సంతోషంగా లేదని కార్మికుల వారి న్యాయమైన డిమాండ్ల కోసం గత 33 రోజులకు సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం కార్మికుల పక్షాన ఈ ప్రభుత్వానికి ఉన్న నైతికత ఏమిటి అనేది అర్థమవుతుందని అన్నారు.. కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులు నుండి ఒక ఉద్యోగం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మా పార్టీ ప్రజా ప్రతినిధులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంపీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కి ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్,కి తమ సమస్యలపై వివరించి చట్టసభల్లో వారి ద్వారా మీకు మద్దతుగా ప్రభుత్వానికి విన్నవిస్తామని తెలియజేశారు ఈ మద్దతు ప్రకటించిన వారిలో టిఆర్ఎస్ మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు. సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్.బత్తుల నరసింహులు, యువజన విభాగం నాయకులు బద్ది బాబి, కొల్లిపాక శివ ఉన్నారు.

# నిజామాబాద్ జిల్లా లో పోలీస్ సంస్మరణ వారోత్సవాలు ప్రారంభం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా లో పోలీస్ కమిషనర్ వెల్లడి నిజామాబాద్ పోలీస్ సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను విధి నిర్వహణలో భాగంగా త్యాగం చేయడం జరిగిందని,వారి త్యాగం వలనే నేడు శాంతియుత వాతవరణం నెలకొన్నదని.ప్రజలు కూడా శాంతి యుతంగా ఉంటున్నారని,వారి త్యాగలను గుర్తు చేసుకోవడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఆదేశాల మెరకు తేది: 21-10-2025 నుండి తేది: 31-10-2025 వరకు నిజామాబాద్ కమిషనరేటులోని నిజామాబాద్, ఆర్మూర్,బోధన్,డివిజన్ ల పరిధిలలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో తేది: 20-10-2025 నాడు జనరద్దీ గల ప్రదేశాలలో,ఆర్.టి.సి బస్టాండ్లలో,రైల్వే స్టేషన్స్ యందు బ్యానర్స్, హోర్డింగ్స్, పోస్టర్ లు ఏర్పాటు చేయడం.తేది: 21-10-2025 నాడు అమరవీరుల దినోత్సవ కార్యక్రమం పోలీస్ హెడ్ క్వార్టర్స్ యందు ఉదయం 8 గంటలకు నిర్వహణ.తేది: 22-10-2025 నాడు అమరవీరుల కుటుంబాలను పరమర్శించడం నిజామాబాద్ డివిజన్ లో మాత్రమే.తేది: 23-10-2025 నాడు వ్యాసరచన పోటీలు (తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ లో)ఎ) విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఆన్లైన్ లో అంశము : డ్రగ్స్ నిర్వహణ నివారణలో పోలీసుల పాత్ర విధ్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు.బి) షార్ట్ ఫిలిమ్స్ కాంపిటేషన్ (3 నిమిషాల విడిదిగలవి ) ఫోటో గ్రాఫి కాంపిటేషన్.తేది: 24-10-2025 నాడు అమరవీరుల కుటుంబాలను పరమర్శించడం ఆర్మూర్, బోధన్ డివిజన్ ల లో మాత్రం.తేది:25-10-2025 నాడు సైకిల్ ర్యాలీ,ద్విచక్ర వాహనాలతో ర్యాలీ (డిచ్ పల్లి నుండి పోలీస్ హెడ్ క్వార్టర్స్ వరకు )తేది: 26-10-2025 నాడు వ్యాస రచన పోటీలు (తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూలో )క్యాటగిరి 1 లో కానిస్టేబుల్ నుండి ఎ.ఎస్.ఐ వరకు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి. అంశం : పని ప్రదేశంలో లింగ వివక్షత.క్యాటగిరి 2 లో ఎస్.ఐ నుండి ఆ పై స్థాయి వరకు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి.అంశము: నేల స్థాయి పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడం.తేది: 27-10-2025 నాడు నిజామాబాద్ డివిజన్ లో కొన్ని కాలనీలలో,కొన్ని గ్రామాలలో ప్రజలకు ఎమి అవసరమో వాటిని గుర్తించడం. తేది: 28-10-2025 నాడు ఆర్మూర్,బోధన్ డివిజన్ లో కొన్ని కాలనీలలో, కొన్ని గ్రామాలలో ప్రజలకు ఎమి అవసరమో వాటిని గుర్తించడం.తేది: 29-10-2025 నాడు పోలీస్ హెడ్ క్వార్టర్స్ యందు రక్తదాన శిబిరం కార్యక్రమం తేది: 30-10-2025 నాడు ఆన్లైన్ ద్వారా ఓపెన్ హౌజ్ కార్యక్రమాలు నిర్వహణ.తేది: 31-10-2025 నాడు క్యాండిల్ ర్యాలీ కార్యక్రమం గాంధీ చౌక్ నుండి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు నిర్వాహణ.ం

# పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డిచ్ పల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యం లో క్రికెట్ టోర్నమెంట్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం లో టోర్నమెంట్..మాదకద్రవ్యాల నివారణ సైబర్ నేరాల నియంత్రణ లకు గాను అవగాహన కార్యక్రమం లో నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.సాయి చైతన్య ఐపీఎస్ ఆదేశాల మేరకు డిచ్ పల్లి మండల పరిధిలో డిచ్ పల్లి పోలీస్ వారి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించబడును. ఆసక్తి గల వారు వారి క్రికెట్ టీం తో తేదీ 15.10.20256 సాయంత్రం 05:00 వరకు డిచ్ పల్లి పోలీస్ వారిని సంప్రది నమోదు చేసుకొగలరు.చేసిన ఫోన్ సంప్రదించవలసిన నా ఫోన్ నెంబర్ కాంటాక్ట్ నం.8712532664 8712532595.

# డాక్టరేట్ అవార్డ్ అందుకున్న మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య




జడ్చర్ల అక్టోబర్ 14, (నిజం చెపుతాం) వెల్ ఎడ్యుకేషన్ %ం% పీస్ కౌన్సిల్ వారి ద్వారా సోషల్ సర్వీస్ డాక్టరేట్ అవార్డ్ అందుకున్న మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య వెల్ ఎడ్యుకేషన్ %ం% పీస్ కౌన్సిల్ న్యూఢిల్లీ వారు భారతదేశంలో వివిధ రంగాలలో సేవ చేసిన వారికి డాక్టరేట్ అవార్డులు అందజేయడం జరిగింది. కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో ఏర్పాటు చేసిన ఈ సంవత్సరం 2025.26 గాను సామాజిక సేవా.కార్యక్రమాలు.పేద విద్యార్థులకు సహాయం..ఆపదలో ఉన్న వారిని అవ్యయంగా పలుకరింపు..స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించినందుకు గుర్తింపుగా. కెవిసీసీఐ చైర్మన్ అశోక్ మెహతా .మరియు ఢిల్లీ ఎమ్మెల్యే పూనమ్ శర్మ చేతులమీదుగా డాక్టరేట్ అవార్డ్ అందుకున్న మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య

# ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



జడ్చర్ల అక్టోబర్ 14, (నిజం చెపుతాం) వడ్డే శీను కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రత్యేక కృషిముంబై యూనివర్సిటీలో విధులు నిర్వర్తిస్తూ ఆరు నెలల క్రితం అకస్మాత్తుగా మరణించిన వడ్డే శీను కుటుంబానికి ఆర్థిక పరంగా సాయం అందేలా శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేశారు.ఎమ్మెల్యే ప్రోత్సాహం మరియు పర్యవేక్షణలో, ఈరోజు వరకు మొత్తం ₹7,35,000/- (ఏడు లక్షల ముప్పై ఐదు వేల రూపాయలు) వడ్డే శీను కుటుంబ సభ్యుల బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరిగింది.మిగిలిన ₹2,65,000/- (రెండు లక్షల అరవై ఐదు వేల రూపాయలు) రూపాయలు కూడా కంపెనీ ప్రతినిధులు రాసుకున్న ఒప్పందం రద్దు అయిన తేదీ నుంచి ఒక నెలలోపుగా కుటుంబ సభ్యులకు అందజేస్తామని సిఐటి హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో గ్రామ ప్రజలు మరియు వడ్డే శీను కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మెల్యే గారి స్పందనకు గ్రామస్తులు ప్రశంసలు వ్యక్తం చేశారు.

# క్రీడాకారుడు దగ్గుల శ్రీనివాసుకు ఘన సన్మానం




రామగుండం అక్టోబర్ 14, (నిజం న్యూస్) రామగుండం:సింగరేణిలో 30 సంవత్సరాలుగా క్రీడలలో చురుకుగా పాల్గొని, ఇటీవల పదోన్నతి పొంది బెల్లంపల్లి ఏరియాకు బదిలీపై వెళ్లిన క్రికెట్,హాకీ క్రీడాకారుడు దగ్గుల శ్రీనివాసును ఆర్.జి.3 మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా క్రీడాకారులు సోమవారం ఘనంగా సన్మానించారు.సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సీఈఆర్ క్లబ్ లో జరిగిన,ఈ కార్యక్రమంలో క్రీడాకారులు శ్రీనివాసును శాలువాలు కప్పి,బహుమతులు అందించి సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ,1992లో సింగరేణిలో ఉద్యోగంలో చేరిన దగ్గుల శ్రీనివాసు ఇప్పటివరకు ఆర్.జి.3 ఏరియాలో సేవలందించి, జమీందార్గా ప్రమోషన్ పొందడం ఆనందకరమని పేర్కొన్నారు.అయితే తాము ఒక నైపుణ్యం కలిగిన సీనియర్ క్రీడాకారున్ని కోల్పోతున్నామన్న బాధను వ్యక్తం చేశారుకార్యక్రమంలో..ఆర్.జి.3 మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలకు చెందిన అనేక మంది క్రీడాకారులు పాల్గొని శ్రీనివాసును ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.

# ఆవులకు గేదెలకు వ్యాధి నివారణ టీకాలు వేయించండి.

**- వెటర్నరీ డాక్టర్ సురేష్ కుమార్ విజ్ఞప్తి.**



గార్ల అక్టోబర్ 14, నిజం న్యూస్:- గార్ల మండలం లోని పశువులకు, (ఆవులు మరియు గేదలకు) గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు వేయబడతాయని పాడిరైతులు, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, ఆవులు గేదలు పెంపకం దారులకు, గార్ల పశువైద్యాధికారి డా.వి.సురేష్ కుమార్ తెలిపారు.15న బుద్ధారం, 17న రాంపురం, 19న ముల్కనూర్, 25న మద్దివంచ, 28న శేరిపురం, 30న చంద్రగిరి, 31న గోపాలపురం, నవంబర్ 3న పోచారం, 6న పుల్లూరు, 11న గార్ల, రెవిన్యూ గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని డాక్టర్ పశు వైద్యాధికారి వి,సురేష్ కుమార్, వీరితో పాటు సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.



బయ్యారం:అక్టోబర్.14.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల తహశీల్దార్ నాగరాజు, ఇంచార్జ్ ఎంపిడిఓ దైవదినం అధ్యక్షతన నిర్వహించిన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు.మండలంలో అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రుల్లో వైద్యం చెయించుకున్న పేదలకి అండగా నిలవాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం 42 మంది లబ్ధిదారులకు13,58,000 వేల రుపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఆపదలో ఉన్న పేదలందరిని ఆదుకోవాలనే సంకల్పంతో మన ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,భూక్యా ప్రవీణ్ నాయక్,వీరబోయిన సంపత్,పగడాల శ్రీనివాస్,చేరుకుపల్లి నర్సయ్య తదితరులు పాల్గోన్నారు.

# యూరియా కోసం వెళ్తూ గాయపడ్డ బాధితులకు ఆర్థిక సహాయం

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్.**



బయ్యారం:అక్టోబర్.14.(నిజం చెపుతాం)బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశానుసారం మండల అధ్యక్షులు తాత గణేష్ ఆధ్వర్యంలో గురిమెల్ల బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ సమక్షంలో బయ్యారం మండలం ఉప్పలపాడు పిఏసిఎస్ సబ్ సెంటర్ కు గత నెల యూరియ కోసం వెళ్తున్న క్రమంలో ప్రమాదవశత్తు ఆటో బోల్తా పడి గాయాలపాలైన 8 మంది బాధిత కుటుంబాలు అయినా మాలోత్ మంగమ్మ,మాలోత్ లక్ష్మి,మాలోత్ వస్య,బోడ లక్ష్మి,బోడ కిషన్,గలిగి సారమ్మ,వజ్జ సూరమ్మ,వజ్జ బుచ్చయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రతి కుటుంబానికి 2 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బానోత్ మురళి కృష్ణ,గంగుల సత్యనారాయణ,వజ్జ భద్రయ్య,నిమ్మల రామారావు,శిరంశెట్టి సాంబయ్య,అల్లం వెంకన్న,ధర్మసోత్ నర్సు,నక్క వెంకన్న,యాకుబ్ పాషా, పటేల్ లక్ష్మయ్య,లచ్చు,నరేందర్, హాతిరం,సదానందం,రమేష్, మునిందర్,కాయం వెంకన్న,రాము, కలిమ్,మధు,సక్రు,బిక్షం,శ్రీను శ్రీకాంత్, రఘు,అశోక్,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో.. పట్టుబడిన ఒక వ్యక్తికి 03 రోజుల జైలు శిక్ష

**- ట్రాఫిక్ సిఐ బి. రాజేశ్వరరావు**



రామగుండం అక్టోబర్ 14, (నిజం న్యూస్)రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో..డ్రంక్%ం%డ్రైవ్ లో దొరికిన 25.మందిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని,వెంకటేష్ దుర్వ ముందు హాజరు పరుచగా..24 మందికి 48,000 రూ.జరిమానా విధించారు.ఆటో డ్రైవర్ గా..పనిచేస్తున్న వ్యక్తి రెండవసారి పట్టుబడగా,03 రోజుల జైలు శిక్ష విధించారు.అతనిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది.

# థింక్-పేర్-షేర్ విధానం పై ఉపాధ్యాయులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





రామగుండం అక్టోబర్ 14,( నిజం న్యూస్)థింక్-పేర్-షేర్ విధానం పై ఉపాధ్యాయులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధ్యాయులకు థింక్-పేర్-షేర్ విధానం పై నిర్వహించిన,శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలో మౌనంగా ఉండేవాళ్ళు, ఇన్ యాక్టివ్ గా ఉండే విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేస్తూ మంచి బోధన అందించేందుకు థింక్ పేర్ షేర్ విధానం అమలుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు.థింక్-పేర్-షేర్ విధానం ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయడానికి ముందు ఉపాధ్యాయులు దీనిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, వారికి ఉన్న ప్రతి అనుమానాలను శిక్షణ కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.థింక్-పేర్-షేర్ విధానం వల్ల మౌనంగా ఇన్ ఆక్టివ్ గా ఉండే విద్యార్థులు ఎక్కువ మాట్లాడే వాళ్ళు అందరికీ సమానంగా మాట్లాడే అవకాశం కలిగిస్తుందని అన్నారు. బోధనలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్య చేయడం ద్వారా.. విద్యార్థుల విద్యా ప్రమాణాలు క్రమంగా మెరుగవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో.. సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ%శీ%-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో

రామగుండం అక్టోబర్ 14, (నిజం న్యూస్)ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గర్రెపల్లి యందు వైద్య సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాధి నిరోధక టీకాల కార్య క్రమమును జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి,పెద్దపల్లి,డాక్టర్ వాణిశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా..జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ,హెపటైటిస్ బి వ్యాధి ముఖ్యంగా రక్తం,శరీర ద్రవాల వ్యాప్తి చెందుతుంది,కావున హెపటైటిస్ బి సోకిన వ్యాధికి సేవలు అందించే క్రమంలో..ఈ వ్యాధి వైద్య సిబ్బందికి సోకే అవకాశం ఉంది అని అన్నారు. అందుకు వైద్య సిబ్బంది రక్షణ కొరకు ఈ వ్యాధి నిరోదక కార్యక్రమం చెప్పట్టడం జరిగింది అని అన్నారు.జీరో డోస్ తీసుకున్నాక నెలకు ఒక డోస్,6 నెలల తర్వాత రెండవ డోస్ తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో..ప్రోగ్రాం అధికారి



డాక్టర్ బి.కిరణ్ కుమార్,స్థానిక వైద్యుడు డా.ఉదయ్ మరియు నర్సింగ్ ఆఫీసర్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన కార్యక్రమం

**- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

మహబూబాబాద్, క్రై రిపోర్టర్, అక్టోబర్, 14(నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో విద్యార్థులు ఎక్కువగా ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇతర ఆన్లైన్ గేమ్స్, వాట్సాప్ వీడియో కాల్స్, ఆన్లైన్ అరెస్ట్ లు, ఓటీపీ లు మెదలగు ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారని తెలియపరచినారుమరియు అట్టి నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని, మరియు విద్యార్థులను ఉద్దేశించి ఇంట్లో తల్లి తండ్రులకు, పెద్దలకు కూడా ఇట్టి నేరాల పట్ల అవగాహన కల్పించాలని చెప్పారు, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి




గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి మరియు స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యాలని తెలియపరచినారు ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యంతో పాటు సుమారు 100 మంది విద్యార్థిని విద్యార్థులు మరియు టౌన్ ఎస్ ఐ.కే. శివ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

**- జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్**

మహబూబాబాద్,అక్టోబర్,14,టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా వైద్యాధికారి అక్కడి వైద్య సేవల అమలును సమగ్రంగా పరిశీలించారు. ఆయన ముందుగా అవుట్ పేషెంట్ (ఒపీ) విభాగాన్ని సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవల విధానాన్ని ప్రత్యక్షంగా గమనించారు.ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సవివరంగా ఆరా తీసి, తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే సిబ్బందితో సమావేశమై, సేవా ధోరణి, రికార్డు నిర్వహణ, ఔషధాల సరఫరా, శుభ్రత మరియు వ్యాధి నివారణ చర్యల అమలు వంటి అంశాలపై సమీక్ష జరిపారు వైద్య సిబ్బందికి రోగుల పట్ల మరింత శ్రద్ధ, మర్యాద మరియు సేవాభావంతో వ్యవహరించవలసిందిగా సూచించారు. ప్రజలకు సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని



పేర్కొన్నారుఅదేవిధంగా ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో పరిశుభ్రత, రికార్డు నిర్వహణ, ల్యాబ్ సేవలు, మాతా–శిశు ఆరోగ్య సేవలు, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు, ప్రజారోగ్య కార్యక్రమాల పురోగతిపై ఆయన ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని,అన్ని జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ ఏహ్ ఎం) కార్యక్రమాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సమగ్రంగా అమలు చేయాలని, ప్రతి కార్యక్రమం లక్ష్యాలు పూర్తిగా నెరవేర్చబడేలా కృషి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, అనిల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల సందర్శన

**- జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న**

నెల్లికుదురు అక్టోబర్.14, జిల్లా ప్రతినిధి (నిజ%శీ% న్యూస్) మంగళవారం నెల్లికుదురు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను, తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ మరియు షెడ్యూల్డ్ కులాల హాస్టల్ లను మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో అందిస్తున్న విద్యా, వసతి, భోజన సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. అలాగే మానసిక ఆరోగ్య, క్రీడలు, వ్యాయామం లాంటి తదితర అంశాలు పై కూడా విద్యార్థులకు నిత్య అవగాహన చేయాలని తెలిపినారు అదేవిధంగా అధికారులు విద్యార్థులు మరియు సిబ్బందికి వర్షం, చలి కాలంలో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా నీటి పరిశుభ్రత పాటించడం, పాఠశాలలో నీరు నిల్వ ఉండనివ్వకపోవడం, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని



అన్నారు. అధికారులు విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి, శుభ్రమైన ఆహారం తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్, విరేచనాలు, టైఫాయిడ్ వంటి వ్యాధులు నివారించవచ్చని విద్యార్థులకు వివరించారు. అలాగే, జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనపడితే అధికారులు వెంటనే ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించాలని, స్వీయచికిత్స చేయరాదని అధికారులకు సూచించారు ఈ సందర్శనలో సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో వైన్ షాప్ టెండర్లకు పలు సూచనలు హర్షనీయం

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి**

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్14,(నిజం చెపుతాం):మునుగోడు నియోజకవర్గంలో వైన్ షాప్ టెండర్లు వేసే వారికి శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పలు సూచనలు చేయడం హర్షనీయం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి.ఈ నేపథ్యంలో ఆయన



విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో ప్రజలు మద్యానికి బానిసలు కాకూడదని,గతంలో బెల్ట్ షాపులలో మద్యం విక్రయాలను అడ్డుకున్నారు.అదేవిధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా మద్యం టెండర్లు వేసే వారికి మద్యం షాపులు సాయంత్రం 4,నాలుగు గంటల నుండి 8 గంటల వరకు షాపులో నడపాలని,బెల్ట్ షాప్ లో నిర్వహించవద్దని,వైన్ షాపులు సిండికేట్ అవ్వకూడదని పలు సూచనలు చేయడం చాలా అభినందనీయమని రమణారెడ్డి ప్రశంసలను కురిపించారు.ఇలాంటి చర్యల వల్ల మునుగోడు నియోజకవర్గం లో ప్రజలు మద్యానికి బానిసలు కాకుండా వారి జీవన శైలి అభివృద్ధి చెందుతుందని,ఆర్థికంగా మెరుగుపడతారని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు,పాల్గొన్నారు.


## గిరిజన ఆశ్రమ పాఠశాల సమస్యలను పరిష్కరించాలి

**- గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల దుస్థితి**
**- మౌలిక సదుపాయాల లేమిపై పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఆవేదన.**



మహబూబాబాద్, అక్టోబర్,14, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థికి కార్పొరేట్ స్థాయిలో విద్యా సదుపాయాలు కల్పిస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేదని ఆయన మండిపడ్డారు. మంగళవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆయన చెప్పారు గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల లేమి విద్యార్థుల భవిష్యత్తును చీకటిలో నెడుతోంది. వసతి గృహాల్లో ఫ్యాన్లు లేక, కరెంటు స్విచ్‌బోర్డులు దెబ్బతిని ఉండటం వల్ల విద్యార్థులు తీవ్రమైన వేడిని తట్టుకోలేక రాత్రంతా నిద్రలేక అవస్థలు పడుతున్నారు. పాఠశాల తరగతి గదుల్లో కూడా ఫ్యాన్ సౌకర్యం లేక విద్యార్థులు చెమటలు పట్టే పరిస్థితి నెలకొంది" అని వివరించారు. పాఠశాల హాస్టల్ ఆవరణలో రాత్రివేళల్లో ఒక్క లైట్ కూడా వెలగడం లేదని, చీకటిలో విద్యార్థులు భయంతో బయటకు రాలేకపోతున్నారని తెలిపారు. బాత్రూంలలో కూడా టాప్స్ పాడైపోవడంతో నీటి సౌకర్యం దాదాపు నిలిచిపోయిందని, లైట్లు లేకపోవడంతో చిన్నారులు రాత్రివేళల్లో అవస్థలు పడుతున్నారని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. "హాస్టల్ గదులు మురికితో నిండిపోయి దుర్వాసన వస్తోంది. పరిశుభ్రత కోసం స్వీపర్లు లేకపోవడంతో పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు. మంచినీటి టాప్స్ పాడైపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఇది చాలా దారుణం" అని ఆయన తీవ్రంగా విమర్శించారు. కొన్ని ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు నేలపై కూర్చొని భోజనం చేయాల్సి వస్తోందని, భోజనం నాణ్యత సరిగా లేక విద్యార్థులు అర్థాకలితో తరగతులకు హాజరవుతున్నారని తెలిపారు. "ఇలాంటి పరిస్థితులు కొనసాగితే గిరిజన విద్యార్థుల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది. తక్షణమే అధికారులు స్పందించి పాఠశాలల్లో అన్ని సదుపాయాలు కల్పించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖను ఉద్దేశించి, మాట్లాడుతూ "గిరిజన పిల్లలు చదువుకుంటున్న పాఠశాలల్లో చీకటిని తొలగించండి. ఫ్యాన్లు, లైట్లు, నీటి సదుపాయాలు, పరిశుభ్రతా సిబ్బంది ఇవన్నీ మానవ హక్కుల భాగం. వెంటనే చర్యలు తీసుకోకపోతే పిడిఎస్యు తరఫున ఉద్యమం ప్రారంభిస్తాం" అని హెచ్చరించారు.ం

## పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు






**- డిప్యూటీ సి.ఎం.భట్టి విక్రమార్క మల్లు**

రామగుండం అక్టోబర్ 14,( నిజం న్యూస్)కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో భేటీ అవ్వాలి..బకాయిల కోసం తరగతి గదుల నుంచి పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సి.ఎం.భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్,ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా..డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ...బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద ప్రైవేటు పాఠశాల యాజమాన్యులు వారి బడులలో చదివే విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయడానికి వీలు లేదని అన్నారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజు కట్టమని అడగటం లేదా విద్యార్థులను బయటకు పంపడం వంటి వాటికి పాల్పడితే తీవ్రంగా పరిగణించి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల నుంచి, విద్యార్థులను బయటికి పంపడానికి వీలు లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో సమావేశమై పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఏదైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని అన్నారు.సామాజిక బాధ్యతగా భావించి విద్యా రంగం పై ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం క్రమ పద్ధతిలో విడుదల చేస్తుందని,బకాయిల కోసం విద్యార్థులను అవమానించినట్లు ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో చాలా చోట్ల పిల్లలు ధర్నా చేసే పరిస్థితి ఉందని,దీనిని కలెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ వెంటనే నివారించాలని, సంబంధిత పాఠశాల యాజమాన్యులతో చర్చించి పిల్లలకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో.. విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాలలో ముందుండాలి





**- బాలికల సంరక్షణ ఎంతో అవసరం**
**- జనంపల్లి గురుకుల పాఠశాలలో అవగాహన సదస్సు**
**-హాజరైన ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి**

రామన్నపేట అక్టోబర్ 14 (నిజం చెపుతాం)బాలికలు అన్ని రంగాలలో ముందుండాలని సంరక్షణ ఎంతో అవసరమని మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాల నందు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారి అదేశాలనుసారం మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ నాగమణి సమక్షంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించి, ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలంలు కలిసి అంతర్జాతీయ బాలికల హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సు కి మొత్తం 460 విద్యార్థులు హాజరయ్యారు. హాజరైన విద్యార్థులకి బాలికల చట్టాలు, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, మహిళల రక్షణ, సంరక్షణ, విద్య, వైద్యం, సమాన హక్కులు, లింగ వివక్ష తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, భోజన సదుపాయం పరిశీలించి, చదువుతో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ నుండి రాఘవేందర్, వెంకట్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ పూరన్ కుమార్ కుటుంబానికి రాహుల్ పరామర్శ

కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ మంగళవారం ఆత్మహత్య చేసుకున్న హర్యానా ఐపీఎస్ అధికారి వై.పురాన్ కుమార్ కుటుంబాన్ని కలిశారు. విమానాశ్రయంలో దిగిన తర్వాత, రాహుల్ గాంధీ ఉదయం 11:08 గంటలకు సెక్టార్ 24లోని కుమార్ నివాసానికి చేరుకుని తన సంతాపాన్ని తెలియజేశారు.దివంగత ఐపీఎస్ అధికారికి రాహుల్ పుష్పగుచ్ఛాలు ఉంచి, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. 2001 బ్యాచ్ ఇండియన్ పోలీస్ సర్వీస్ అధికారి అయిన పూరన్ కుమార్ అక్టోబర్ 7న తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఘనంగా జ్యోష్నా రేణుకారెడ్డి పుట్టినరోజు వేడుకలు

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి అక్టోబర్:14తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చి"కర్రి జ్యోష్నా రేణుకారెడ్డి 12 వసంతాలు పూర్తి చేసుకుని 13 వసంతం లో అడుగుపెట్టిన సందర్భంగా చిన్నారులు మధ్య స్నేహితులతో పుట్టినరోజు వేడుకలు సోమవారం రోజు ఘనంగా జరిగాయి. చిన్నారులు మరియు స్నేహితులు, పెద్దలు రేణుకా రెడ్డి కి ముందుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిఆశీస్సులుఅందజేశారు,అనంతరం కేక్ కట్ చేశారు తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి తమ అమూల్యమైన ఆశీస్సులు అందించిన పెద్దలకు, స్నేహితులకు జ్యోష్టా ధన్యవాదాలు తెలియజేసింది





# 17న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

నేరేడుచర్ల, అక్టోబర్ 14/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరా స్వామి వార్షిక మహోత్సం శనివారం రోజు ది:17:10:2025 న ఉదయం 6:30 గం:లకు మామిడి తోరణంతో మొదలకోని అభిషేకంలు పూజకార్యక్రమాలు పుష్పా ర్చన ఉదయం10:30 ని.లకు స్వామివారి కల్యాణాం 12:00 గం: లకు స్వామివారి రధోత్సవం “” మహా అన్నదానం”” 12:30 నిలకు కార్యక్రమము కలదు సాయంత్రం 7:00 గం లకు: పవళింపు సేవా కావున భక్తులెల్లరు ఇట్టికార్య క్రామములో పాల్గొని స్వామి వారి తిర్ధప్రసాదంలు స్వీకరించగలరు స్వామివారి దీవెనలు పొందగలరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటి నేరేడుచర్ల వారు సమావేశంలో తెలిపారు.



# సెక్యూరిటీ గార్డ్స్ కు 138 జీ.వో ప్రకారంగా వేతనాలు మంజూరు చేయాలి

**- కాకినాడ జి జి హెచ్ లో పార్కింగ్ సమస్య తీర్చాలి**

**- సెక్యూరిటీ గార్డ్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలి**



కాకినాడ,అక్టోబర్ 14 (నిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ %ఉ% సెక్యూరిటీ గార్డ్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి లో మంగళవారం ఉదయం మెయిన్ గేటు వద్ద అప్పారావు అధ్యక్షతన సెక్యూరిటీ గార్డ్ సమస్యల పరిష్కరించాలని, జీవో ప్రకారంగా వేతనాలు మంజూరు చేయాలని నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ కాంట్రాక్టర్ సెక్యూరిటీ గార్డ్స్ కు జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేయడం లేదని, శ్రమకు తగిన వేతనం రావడం లేదని శ్రమ దోపిడీకు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 138 ప్రకారంగా ఈపిఎఫ్ ఈఎస్ఐ తో కలిపి వేతనాలు 18600 మంజూరు చేయవలసి ఉండగా కేవలం 12,100 రూ.. మాత్రమే మంజూరు చేస్తున్నారన్నారు. అదనపు డ్యూటీల బకాయి వేతనాలు, ఈపీఎఫ్ ఈఎస్ఐ తో కలిపి తక్షణమే చెల్లించాలని, సెక్యూరిటీ గార్డ్స్ కు వారాంతపు సెలవుతోపాటు 21 పండగ సెలవులు అమలు చేయాలని, సెక్యూరిటీ గార్డ్స్ ను ఆప్కాస్ లో విలీనం చేయాలని, సెక్యూరిటీ గార్డ్స్ %ఎ% తుమ్మిన, దగ్గిన ఉపాధి నిలిపి వేస్తున్నారని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన అన్నారు. యూనిఫారం రెండు జతలు అందజేసి కుట్టు కూలి మంజూరు చేయాలని ఆయన అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ ఖాతాలో జమైనది ఎప్పటికప్పుడు సెక్యూరిటీ గార్డ్ కు తెలియపరిచేందుకు ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ల నియమించాలని, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో నిత్యం రోజుకి 4,000 మంది పైనే వైద్య సౌకర్యం నిమిత్తం వస్తున్న పేషెంట్లకు వారి బంధువులకు పార్కింగ్ స్థలం తీవ్రత ఇబ్బందులకు గురి చేస్తుందని, ప్రజలకు అసౌకర్యాలు ఏర్పడకుండా బైక్ పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసి పార్కింగ్ సమస్య తీర్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్. అనిల్ కుమార్, ఎం జాన్ బాబు, కాటూరి రాజు, కే వెంకటేష్, వి వెంకటరమణ, షఫీ ఖాన్, మేరా బి, రత్నం, ఎం వెంకటలక్ష్మి, ఎస్. వెంకటలక్ష్మి, రామలక్ష్మి, వి దుర్గాభవాని, గీతా దుర్గాభవాని తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్.టి.ఐ. సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

**- మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో.**

నేరేడుచర్ల, 14/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో అధ్యక్షతన ఆర్.టి.ఐ. సమాచారం హక్కు చట్టం- 2005 పై మండల స్థాయి కార్యాలయ సిబ్బంది తో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డి. సోమసుందర్ రెడ్డి, మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల ఎన్. ఆర్. ఈజీ. ఎస్. ఉపాధి హామీ సిబ్బంది మండల స్థాయి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# కోదండ రామాలయంలో భక్తిశ్రద్ధలతో పంచామృతాఅభిషేకాలు.

నేరేడుచర్ల, అక్టోబర్ 14/ నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల లోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీకోదండరామాలయంలోమంగళవారం శ్రీరాముడి జన్మనక్షత్రం పునర్వసు నక్షత్ర సందర్భంగా భక్తిశ్రద్ధలతోపంచామృత విశేషాభిషేకాలు చేశారు ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో మొదట ఆలయ ఆవరణలో ఉన్న ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం స్వామివారికి అర్చన శేష ఆవు పాలు ఆవు నెయ్యి తేనే పంచదార వివిధ రకాల పండ్ల రసాలతో గంధము పసుపు ముద్దలు తదితరాలతో అభిషేకాలు నీరాజనమంత్రపుష్పం అత్యంత భక్తిశ్రద్ధలతో సంప్రదాయ సిద్ధంగా చేశారు, ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ పూజా కార్యక్రమాల్లో భువనగిరి అంజయ్య, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి,తాటికొండ సత్యనారాయణ రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, మా శెట్టి సైదయ్య, జట్టి వెంకటేశ్వర్లు, భరత్, కుంకు శ్రీనివాసరావు, సుధాకర్ రెడ్డి, పోతుగంటి సత్యనారాయణ, కాంపెల్లి నారాయణరెడ్డి, రాచకొండ రామారావు, ఎం శ్రీనివాస చారి, కట్టమూరి మధు, కొణతం విజయలక్ష్మి, పానుగోటి శోభ, పులిజాల గంగనాయకమ్మ, వనజ రెడ్డి,కట్ట జ్యోతి, రాచకొండ పద్మ, పార్వతి,మా శెట్టి నాగలక్ష్మి, చింతకుంట్ల లక్ష్మి, రేణుక, భక్తులు పాల్గొన్నారు



# ప్రాణం పోసిన ఆశావర్కర్లకు నెల్లుట్ల యువత అభినందనలు

జనగాం జిల్లా అక్టోబర్ 14(నిజం చెపుతా %శీ%): ఇటీవల లింగాల గణపురం గ్రామానికి చెందిన మహిళకు పురిటి నొప్పులు అధికంగా రావడంతో నెల్లుట్ల గ్రామంలో ఆశ వర్కర్లు డెలివరీ చేసి తల్లి బిడ్డల్ని సురక్షితంగా కాపాడడం జరిగింది అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆశ వర్కర్లు తమ సమయస్ఫూర్తి ప్రదర్శిస్తూ ఆటోలోనే డెలివరీ చేయడం జరిగింది. సమయానికి స్పందించి తల్లి బిడ్డకు ప్రాణం పోసిన తుడిగొండ సరస్వతి, నల్ల సుగుణ, నర్సింగ్ పద్మ, జెగ్గం ఉమా, చిటూరి అరుణ,కొండ పుష్ప, నర్సింగ రజిత,మనోహర ఆశా వర్కర్లను నెల్లుట్ల యువకులు ఘనంగా సన్మానించారు.అనంతరం నెల్లుట్ల యువకులు నల్ల రాహుల్ మాట్లాడుతూ నెల్లుట్ల గ్రామ ఆశవర్కర్లు ప్రాణం నిలపడమే కాదు మిగతా ఉద్యోగులకు ఒక స్ఫూర్తి నింపారని,నెల్లుట్ల గ్రామానికి మంచి పేరు తెచ్చారని అభినందించారు. రాబోయే రోజుల్లో కూడా ఉద్యోగులు జీతం కోసం కాకుండా ఉద్యోగంలో జీవితం పెట్టి పని చేయాలని తెలిపారు.. ఈ సన్మాన కార్యక్రమంలో నల్ల విల్సన్,చిటూరి అమృత్, నల్ల కమలాకర్ దామరపల్ల లక్ష్మన్, నల్ల దిలీప్, కర్ణ తదితరులు పాల్గొన్నారు



# పాడి పశువులకు ఉచిత గాలి కుంట వ్యాధి నిరోధకటీకా కార్యక్రమం

**- పెంచికల్ దిన్నపశువైద్య అధికారి నరేష్ ఆధ్వర్యంలో**

నేరేడుచర్ల, అక్టోబర్ 14/నిజం చెపుతాం న్యూస్: ది.15/ 10/ 2025 నుండి నెల రోజుల పాటు నేరేడు చర్ల మండలంలోని అన్ని గ్రామాల్లో, మూడు నెలల వయస్సు దాటిన ఆవులు, గేదెలకు 7వ విడతకు చితగాలికుంట(ఎఫ్.ఎం.డి)టీకాకార్యక్రమం.నిర్వహించబడుతుంది .ఈకార్యక్రమాన్నివిజయవంతంగా నిర్వహించడానికి, అందుబాటులో ఉన్న సిబ్బందితో కలిసి నాలుగు పశువైద్య బృందాలను ఏర్పాటు చేసి, పర్యవేక్షణలో డా. నరేష్ పెంచికల్ దిన్న ఆధ్వర్యంలో నెల రోజులు పాటు ప్రతి గ్రామాన్ని సందర్శించి, మూడు నెలల వయస్సు పైబడిన గేదెలు జాతి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుంది.అందువల్ల రైతు సోదరులు తమ పశువులకు టీకాలు వేయించుకొని, గుర్తింపు కోసం చెవిపోగు వేయించుకొని, "భారత్ పశుధన్ యాప్" లో నమోదు చేసుకుని గాలికుంటువ్యాధిరహితవాతావరణంకొనసాగించటానికిసహకరించ వలసిందిగా రైతులను కోరుతున్నాం .

# ఓటు చోరీతోనే మూడో సారి బీజేపీ అధికారంలోకి వచ్చింది

**- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

**- భీంపూర్ మండలంలో ఓట్ చోరీ పై సంతకాల సేకరణ**



భీంపూర్ అక్టోబర్ 14,(నిజం చెపుతాం): మండల కేంద్రంలోని ఓట్ చోరిపై ప్రజల నుండి భీంపూర్ మండల నాయకులతో కలిసి మంగళవారం సంతకాల తీసుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ఓటు చోరీతోనే బీజేపీ కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్ గాంధీ బీజేపీ ఓటు చోరీ చేసిన తీరును బయట పెట్టారని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యం ఓటును కూడా దొంగిలించి గద్దెనెక్కిన బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపాకలో నేతన్నలకు ఉచిత కంటి అద్దాల పంపిణీ

సంస్థాన్ నారాయణపురం,పుట్టపాక,అక్టోబర్ 14,(నిజం చెపుతాం):పుట్టపాక గ్రామంలో క్రియేటర్ సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ సామల భాస్కర్ ఆధ్వర్యంలో యంగ్ ఇండియన్స్ చైర్మన్ అశ్విన్ అగర్వాల్,కో చైర్మన్ పూనమ్ అగర్వాల్,గ్రామీణ ఇనిషియేటివ్ చైర్మన్ అర్జున్ కేడియా,కో చైర్మన్ నిఖిల్ బహేతి గారల సౌజన్యంతో ఈరోజు పద్మశాలి చేనేత కళాకారులకు ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది.ట్రస్ట్ ఫౌండర్ భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందుటకు పద్మశాలి చేనేత కళాకారులందరూ ఏకతాటిపై ఉండి,మన జీవన స్థితిగతులు మారడానికి ప్రతి చేనేత సమావేశాలకు హాజరుకావాలని,మన హక్కులు మన వాటాను సాధించుకోవాలని అన్నారు.ఇండియన్స్ వారికి పుట్టపాక గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎంగ్ ఇండియన్స్ అధినేతల యొక్క కార్యక్రమంలో పుట్టపాక పద్మశాలి సంఘం అధ్యక్షులు గజం హనుమంతు,రాష్ట్ర పద్మశాలి మహిళా సంఘం ఉపాధ్యక్షులు సామల విజయలక్ష్మి,మండల పద్మశాలి నాయకులు గజం వెంకటేశ్వర్లు,పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పానుగంటి వెంకట్రావు,కోశాధికారి అయిటిపాముల శంకర్,సహాయ కార్యదర్శి రావిరాల మల్లేష్,కార్యవర్గ సభ్యులు గంజి శంకరయ్య,వాసం మహేష్,సామల యాదయ్య,తడక వెంకటేశ్వర్లు,గుండు చంద్రకళ,గజం నిర్మల,పానుగంటి పద్మ,పద్మశాలి చేనేత కళాకారులు పాల్గొన్నారు.





# ఉచితంగా గాలికుంటు నివారణ వ్యాధి టీకాలు

**- పశు వైద్య అధికారి శంకర్ యాదవ్..**

మాద్నూర్ అక్టోబర్14 (నిజం చెపుతాం): పశువులలో గాలి కుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా ఈనెల15 నుండి నవంబర్ 14 వరకు పశువులకు గాలికుంటు నివారణ వ్యాధి టీకాలు వేస్తున్నట్లు మండల పశువైద్య అధికారి శంకర్ యాదవ్ చెప్పారు.ఆయన తెలిపిన వివరాల మేరకు మండలంలోని మాద్నూర, ఇర్సిన్ పశు వైద్య శాల అధికారులు 3 బృందాలుగా ఏర్పడి ఈనెల 15 నుండి నవంబర్ 14 వరకు గాలికుంటు నివారణ టీకాలు వేసనట్లు ఆయన చెప్పారు. ఈనెల 15,16,17 మాద్నూర, ఇర్సిన్ లో,18,21న నాగిళ్ళ, అపురుపల్లిలో,22న నాగిళ్ళ, నల్లవారి పల్లిలో,23,24 ఫిరోజ్ నగర్,నాగిళ్ళ,కలకొండ,25న కొల్లురుపల్లి,కలకొండ,27న కుల్లురుపల్లి చంద్రాయన్ పల్లి, 28న రాజీవ్ నగర్ తాండ, చంద్రాయన్ పల్లి,29,30న అప్పారెడ్డిపల్లి,గిరి కొత్తపల్లి, నర్సంపల్లి,31న దొడ్డపహడ్,అందుగుల, అక్టోబర్ 01న అంతంపేట, గిరికొత్తపల్లి,అక్టోబర్ 3న జయరాం తాండ,కాట్రం తాండ,కుబ్బతాండ, అక్టోబర్ 04న బాలు తండా,కోర్ర తండా,పల్లె తాండ,అక్టోబర్ 05న పకీర తండా,కోర్ర తండా జర్పుల తండా, అక్టోబర్ 06 నర్సాయపల్లి,మన్నెతండా, అక్టోబర్ 07 నల్లచెరువు, పలుగుతాండ,అక్టోబర్ 08 బ్రాహ్మణపల్లి, ఇర్సిన్-( రెడ్డిపురం ),అక్టోబర్ 10 అక్టోబర్ అన్నేబోయనపల్లి, కలకొండ-రెడ్డి పురం,అక్టోబర్ 11ఆర్కపల్లి,గోప్యతండా, అక్టోబర్12 ఆశిరెడ్డిపల్లి, మర్రిబండ తండా,అక్టోబర్ 13 సుద్దపల్లి,సంద్రల గడ్డ తండా, అక్టోబర్ 14 సుద్దపల్లి దిల్ వార్ ఖాన్ పల్లి పైన తెలిపిన తేదీలలో ఆయా గ్రామాలలో కి వచ్చే పశు వైద్య సిబ్బందికి సహకరించి గాలికుంటు నివారణ వ్యాధి టీకాలు వేయించుకోగలరు.



# విశాఖలో గిగావాట్ స్కేల్ సామర్థ్యంతో గూగుల్ ఏఐ హబ్

టెక్నాలజీ ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా విశాఖపట్నానికి భారీ గుర్తింపు లభించనుంది. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్, తమ మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌ను విశాఖలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దీనిపై గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ సోషల్ మీడియాలో స్పందించారు. భారతదేశంలో ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కీలక ముందడుగు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సుందర్ పిచాయ్, "విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న గూగుల్ తొలి ఏఐ హబ్ ప్రణాళికలను ప్రధాని నరేంద్ర మోదీతో పంచుకోవడం చాలా సంతోషంగా అనిపించింది. ఇవాళ జరిగింది ఒక చారిత్రాత్మక పరిణామం" అని పేర్కొన్నారు. ఈ హబ్ కేవలం ఒక కార్యాలయంగా కాకుండా, అత్యంత శక్తివంతమైన సాంకేతిక కేంద్రంగా రూపుదిద్దుకోనుందని వివరించారు. ఈ ఏఐ హబ్ ద్వారా గిగావాట్ స్థాయి కంప్యూటింగ్ సామర్థ్యం, కొత్త అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వే, భారీ ఇంధన మౌలిక సదుపాయాలను ఒకేచోట అనుసంధానించనున్నట్లు సుందర్ పిచాయ్ తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా గూగుల్ తమ అత్యాధునిక టెక్నాలజీని భారతీయ సంస్థలకు, వినియోగదారులకు మరింత చేరువ చేస్తుందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలను

# ఎస్ ఈ జెడ్ భూములు రైతులకు బదిలీ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం కృషి

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్.**
**- కాకినాడ ఎస్ఈజెడ్ భూములు రైతులకు బదిలీ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు పూర్తిగా మినహాయింపు..**




కాకినాడ, అక్టోబర్ 14 (నిజం ప్రతినిధి): కాకినాడ ఎస్ఈజెడ్ భూములు రైతుల పేరును బదిలీ ప్రక్రియకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ.. స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు పూర్తిగా మినహాయింపు ఇచ్చిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాకినాడ కేఎస్ఈజెడ్ రైతులకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమైన నిర్ణయం తీసుకుందన్నారు. ఇందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. కాకినాడ ఎస్ఈజెడ్ లిమిటెడ్ ద్వారా రైతులకు బదిలీ చేయాల్సిన 2,180 ఎకరాల భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ పత్రాలపై స్టాంపు డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఫీజులు పూర్తిగా మినహాయించబడ్డాయని ఆయన తెలిపారు. ఈ మినహాయింపు 1899 స్టాంపు చట్టం సెక్షన్ 9(1)(%ఝ%) మరియు 1908 రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 78 ప్రకారం అమలు చేయబడుతుందని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా తెలిపిందన్నారు. ఈ మినహాయింపు కేవలం రైతుల పక్షాన జరిగే భూమి బదిలీలకు మాత్రమే వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. డెవలపర్లు, యూనిట్లు లేదా స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎస్ఈజెడ్) అభివృద్ధి కార్యక్రమాల కోసం జరిగే లావాదేవీలకు మాత్రం ఈ మినహాయింపు వర్తించదని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రైతులకు ఆర్థిక భారం తగ్గించడంతో పాటు ప్రభుత్వంపై నమ్మకం పెంచే సానుకూల చర్యగా నిలుస్తుందని. రైతులు తమ భూముల బదిలీ ప్రక్రియలో ఈ మినహాయింపు నిబంధనలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు.

# గూగుల్ డేటా సెంటర్ రాకతో రాష్ట్ర సర్వతోమకాభివృద్ధి

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



కాకినాడ, అక్టోబర్ 14 (నిజం ప్రతినిధి): గూగుల్ డేటా సెంటర్ రాకతో యంగెస్ట్ స్టేట్ గా ఉన్న ఆంధ్రప్రదేశ్ హైయెస్ట్ ఇన్వెస్ట్మెంట్ స్టేట్ గా మారుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకురావడం జరుగుతుందని, సాంకేతిక రంగం రాష్ట్ర భవిష్యత్తును ఏరకంగా మారుస్తుందో హైదరాబాద్ ఉదాహరణ అని, ఆనాడు చంద్రబాబు నాయుడు హైదరాబాదును ఐటీ హబ్ గా మార్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనకు దూర దృష్టితో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలను హైదరాబాద్ కు తీసుకువచ్చారని, నేడు చంద్రబాబు సారధ్యంలో విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రాకతో ఆంధ్ర రాష్ట్రం డిజిటల్ హబ్ గా మారుతుందని, నేడు గూగుల్ సంస్థ విశాఖలో 87 వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో సౌత్ ఏషియాలోనే అతిపెద్ద రెండవ డేటా క్లస్టర్ ను ఏర్పాటు చేయబోతుందని, ఇది రాష్ట్ర అభివృద్ధిలో ఒక మైలురాయిగా మారుతుందని, సింగపూర్, అమెరికా, మలేషియా, వంటి దేశాల్లో పర్యటించి రాష్ట్రానికి పెట్టుబడులను ఉద్యోగ అవకాశాలను తీసుకురావడం జరుగుతుందని, గూగుల్ రాకతో రానున్న కాలంలో ఐటీ, టెక్, ఏఐ కంపెనీలు ఆంధ్ర రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయని, గూగుల్ లాంటి ప్రముఖ సంస్థలు రాకతో ఆంధ్ర రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు లభిస్తాయి అని, నేడు గూగుల్ సంస్థ రాకతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, విద్య, వైద్య రంగాలు మెరుగుపడతాయని, గత వైసిపి ప్రభుత్వం ఎటువంటి ఐటీ కంపెనీలు, పరిశ్రమలు ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి కృషి చేయలేదని, రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తగిలిపోయే విధంగా పాలన సాగించారని పేర్కొన్నారు.

# బిసి లను అణిచివేసేందుకే అగ్రవర్ణ ఆదిపత్య కులాల కుట్రలు





**-జనాభాలో 60 శాతం బిసిలు ఉన్నా 42శాతం రిజర్వేషన్ల పై ఎందుకు ఈ కుట్రలు**
**- బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**
**- చెన్నారావుపేట మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న బిసి సంఘ నాయకులు**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 14(నిజం న్యూస్)వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండల కేంద్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై మండలంలోని బీసీ నాయకులతో పెద్ద ఎత్తున ప్రధాన రహదారిపై రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా హైకోర్టులో అగ్రకుల రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావాలని హైకోర్టులో పిటిషన్ వేసి బీసీల రిజర్వేషన్లను కుట్రపూరితంగా ఆపడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్టంలో 60 శాతానికి పైగా ఉన్న బిసిలను79 ఏళ్లుగా అణిచివేతకు గురి చేస్తూ విద్య వైద్య ఉద్యోగం ఉపాధి రంగాలతో పాటు రాజకీయ రంగంలో జనాభా దామాషా ప్రకారం వనరులు రాకుండా రాజకీయ అధికారం లేకుండా స్వతంత్ర భారత దేశంలో అణిచివేసేందుకు కొనసాగుతున్న కుట్రలో భాగమే అని అన్నారు. బీసీ సంఘాల పోరాటాల ఫలితంగానే 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే సమయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు చూస్తే బీసీ రిజర్వేషన్ల పై జి ఓ ఇచ్చింది రెడ్డి ప్రభుత్వం అడ్డుకుంటుంది రెడ్డి కులాలు రెడ్డి జాగృతి అనేది స్పష్టంగా అర్థం అవుతుందని ఇప్పటికైనా బీసీలు ఆలోచన చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కొంతమంది బీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు అగ్రవర్ణ పార్టీలకు చెంచాలుగా మారారని అటువంటి వారు ఇంకా ఎవరైనా ఉంటే సోయి తెచ్చుకుని 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు బీసీ సంఘాలతో కలిసి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా కార్యదర్శులు సంగెం రమేష్, మేరుగు శంకర్ లింగం, మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, ఉపాధ్యక్షుడు ముత్యం చేరాలు, మండల నాయకులు బుర్ర సుదర్శన్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ నరేందర్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ అధ్యక్షుడు తాళ్ళపెల్లి నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు కుండె కుమారస్వామి కురుమ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవి, పాపయ్యపేట గ్రామ అధ్యక్షుడు సాయికృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కందాల వెంకటేశ్వర్లు, కోశాధికారి సంతోష్ గౌడ్, చిట్టె శ్రీనివాస్, మొర్రి కట్టయ్య, కొత్తపల్లి బోస్

# కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ఆత్మకూర్(ఎం)అక్టోబర్ 14(నిజం చెపుతాం) ఆత్మకూరు పట్టణ కేంద్రంలో అనారోగ్యం కారణంగా గడ్డమీద యాదయ్య మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బీసు చందర్,గౌడ్ మరియు మాజీ ఎంపీటీసీ యాస కవిత, ఇంద్రారెడ్డి, ఆత్మకూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోరే వెంకన్న,నాయకులు కోరే బిక్షపతి,గడ్డం దశరథ కొండపల్లి అబ్బ సాయిలు,నాతి రాజు,ఎలిమినేటి ఎల్లెందర్,స్వామి పంజాల కృష్ణమూర్తి మాధ సత్తయ్య ఎలగందుల లక్ష్మణ్ గజ్జోస్,లింగయ్య ఎండి హైమత్,పంజాల రాజు తదితరులు పాల్గొన్నారు



# గూడూరు కేజీబీవీ ఎస్.ఓ పై చర్యలు తీసుకోవాలని డిఇఓ కు వినతి పత్రం అందజేసిన ఎన్.టి.వి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్

**- ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు అంగోత్ చందూలాల్..**



గూడూరు ప్రతినిధి అక్టోబర్ అక్టోబర్ 14 నిజం చెబుతాం గూడూరు మండలం లోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల (కేజీబీవీ) ఎస్.ఓ బియ్యం అమ్మకం ఘటనపై ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. నెల రోజుల క్రితం బియ్యం అమ్మకంలో పట్టుబడినప్పటికీ ఇప్పటివరకు సంబంధిత అధికారుల నుండి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఎల్.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు అంగోత్ చందూలాల్, ఎన్.టి.వి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్ లు అన్నారు.ఈ విషయమై వారు మహబూబాబాద్ జిల్లా విద్యాధికారి (డిఈఓ) గారికి వినతి పత్రం సమర్పించారు.ఒసంఘటిత అవినీతి పై సమగ్రమైన విచారణ జరిపించి బ్రాహ్మణపల్లి కేజీబీవీ ఎస్.ఓ పోలేపల్లి సునీత ను వెంటనే సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ వ్యవహారంపై సంబంధించిన శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తుపాఠశాలల్లో ఇలాంటి అవినీతి ఘటనలకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన శాసనసభ్యులు





**- ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,**
**- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 14(నిజం చెపుతాం)హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి,ఆలేరు అభివృద్ధి కోసం గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణం పనుల పురోగత తెలుసుకోవడం జరిగింది. ఆలేరు అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న సందర్భంగా సీఎం ఎమ్మెల్యేలను అభినందించారు.ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించడం జరిగింది.రాబోయే ఎన్నికల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టి విజయవంతం చేయగలరని కోరడం జరిగింది. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకు టికెట్ ఇచ్చి గెలిపించగలరని కోరడం జరిగింది.

# ఆలేరు మండల కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా సుధీర్ ఏకగ్రీవ ఎన్నిక



ఆలేరు అక్టోబర్ 14 (నిజం చెపుతాం) ఆలేరు మండల కుమ్మరి సంఘం కమిటీ ఎన్నికలు మండల కేంద్రంలో అత్యంత ఉత్సాహంగా,ఘనంగా నిర్వహించబడ్డాయి.మండలంలోని అన్ని గ్రామాల కుమ్మరి వృత్తిదారులు పెద్ద సంఖ్యలో హాజరై ఎన్నికల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ ఎన్నికల్లో సంఘ అభివృద్ధి,సభ్యుల సంక్షేమం,వృత్తిదారుల సమస్యల పరిష్కారం,యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి.అనంతరం సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో కొత్త కమిటీని ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గంగదారి సుధీర్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా జివిలికపల్లి సత్యనారాయణ,కోశాధికారిగా కోరుటూరి బిక్షపతి,ఉపాధ్యక్షుడిగా శనిగరం హరీష్,గౌరవ అధ్యక్షుడిగా గంగదారి ఇస్తారి ఎంపికయ్యారు.సలహాదారులుగా కోరుటూరి నరసింహులు, గంగదారి సత్తయ్య,కట్కూరి రామకృష్ణ,కార్యదర్శిగా తేరాల నరసింహ,అసోసియేట్ అధ్యక్షుడిగా కోరుటూరి బాలురాజు,సహాయ కార్యదర్శులుగా గంగదారి రాజు,కట్కూరి సిద్ధులు,రాజకీయ విభాగంలో కోరుటూరి సతీష్,ఉద్యోగ విభాగంలో కందికొండ సాగర్,యువత విభాగంలో తాడూరి భాస్కర్,మీడియా విభాగంలో కోరుటూరి ఉపేందర్ లు ఎన్నుకోబడ్డారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, వృత్తిదారుల ఆర్థిక స్థితి మెరుగుపరచడం, యువతకు కొత్త అవకాశాలు కల్పించడంలో కృషి చేస్తామని తెలిపారు.అనంతరం అధ్యక్షుడు గంగదారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరి వృత్తి మన సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం.ఈ వృత్తి కొనసాగించడానికి,అభివృద్ధి చెందడానికి సంఘం బలంగా నిలబడుతుంది.ప్రభుత్వ పథకాలు,సబ్సిడీలు ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటాం.వృత్తిదారుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ,యువతను ఈ వృత్తి వైపు ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతాం అని తెలిపారు.ఎన్నికల్లో పాల్గొన్న సభ్యులు కొత్త కమిటీకి హృదయపూర్వక అభినందనలు తెలియజేసి,సంఘ అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి: పల్లెపాటి మాధవులు

యాదగిరిగుట్ట,అక్టోబర్14(నిజంచెపుతాం) అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు మల్లాపురం తాజా మాజీ ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవులు అన్నారు.మంగళవారం మల్లాపురం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇష్టానుసారంగా మల్లాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకే ఇండ్లను కేటాయించారని,యాదగిరిగుట్ట మండలంలో గ్రామాల వారిగా ఎక్కువగా జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు తక్కువగా ఇల్లు కేటాయించడం తక్కువ జనాభా ఉన్న గ్రామాలకు ఎక్కువగా ఇండ్లు కేటాయించిన నఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ప్రభుత్వ పథకం రైతుబంధు, రైతు బీమా కల్యాణ లక్ష్మి, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్టు, మరెన్నో ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. పార్టీలకతీతంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గౌడ శ్రీశైలం,సీనియర్ నాయకులు కారింగుల కిష్టయ్య,కర్రె చంద్రశేఖర్,బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఒగ్గు మల్లేష్,సోషల్ మీడియా కన్వీనర్ ఇండ్ల ప్రసాద్, దుద్దురు రాజు,మోటే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# దండు మల్కాపురం టెక్స్ టైల్ పార్కును సందర్శించిన చేనేత జౌళి శాఖ జెడి ఎన్ వి రావు





చౌటుప్పల్,అక్టోబర్14 (నిజం చెపుతాం)దండు మల్కాపురం (చౌటుప్పల్ మండలం): దండు మల్కాపురం లోని టెక్స్ టైల్ పార్కును చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్వి రావు మంగళవారం సందర్శించారు. ఈ పార్కులో ఉత్పత్తి చేసిన వస్తువులను అమ్మకానికి ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలను ఆయన పరిశీలించారు. ప్రఖ్యాత చిత్రకారిణి రిజిమ కళాఖండాలను తిలకించి ప్రశంసించారు. కళాకారుడు శ్రవణ్ వెదురుతో తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించారు. ప్రాచీన బాతిక్, బ్లాక్, స్క్రీన్, టై అండ్ డై పద్ధతులను నవీకరించి ప్రముఖ అష్ట కళాకారుడు కే. కృష్ణమూర్తి తయారుచేసిన వస్త్రాలను పరిశీలించి అభినందించారు. ఈ పార్కులోని మరమగాలపై దేవాలయాలకు సరఫరా చేయడానికి కందువాలను %స్త్రంఏశీ% ద్వారా తయారు చేయిస్తున్నట్టు తెలిపారు. మరమగాలపై నేస్తున్న కందువాలను పరిశీలించారు. టెక్స్టైల్ పార్కులో సౌకర్యాలు కల్పించాలని, నిర్వహణ బాధ్యతలను టీజీఐఐసీకి అప్పగించాలని ఐలా సర్వీస్ కమిటీ అధ్యక్షుడు ఎం కే డి ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఐ ఐ హెచ్ టి సహాయ ప్రిన్సిపల్ కుమార్, సలహాదారు కోప్రసాచారి, చేనేత జౌళి శాఖ ఏడి శ్రీనివాసరావు, అభివృద్ధి అధికారి బాల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై పోలీసులు దాడి

**- 20,940 రూపాయల నగదు పట్టుబడి.**



నేరేడుచర్ల, అక్టోబర్ 14/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మున్సిపాలిటీ జాన్ పహాడ్ రోడ్డు పరిధిలో సోమవారం రాత్రి ది. 13-10- 2025 9:30 నిమిషాల సమయంలో నేరేడుచర్ల పట్టణం జాన్ పహాడ్ రోడ్ లో గల ఒక దాన్యం కమిషన్ ఆఫీసు నందు నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రాగా నేరేడుచర్ల ఎస్సై ఏ.రవీందర్ వారి సిబ్బందితో కలిసి దాడి నిర్వహించి "అందర్, బహార్" పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుబడి చేసి వారి వద్ద నుండి 20,940/- రూపాయల నగదు 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమైనది. నేరేడుచర్ల ఎస్సై ఏ. రవీందర్, మంగళవారం సమావేశంలో తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవితాన్ని కాపాడే ప్రాథమిక నైపుణ్యం సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 14 నిజం చెపుతాం న్యూస్ రూరల్
హుజూర్నగర్ మండలం లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఈరోజు ప్రజల్లో ప్రాణాలను కాపాడే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సి ఆర్ పి పై అవగాహన కల్పించేందుకు మండల వైద్య అధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ సీ ఆర్ పి అనేది గుండె ఆగిపోయిన వ్యక్తికి తక్షణమే ప్రాణరక్షణ చర్య చేయటానికి ఉపయోగించే పద్ధతిని గుండె దడ ఆగిపోవడం లేదా శ్వాస ఆగిపోవడం వంటి అత్యవసర పరిస్థితిలో ఛాతిపై ఒత్తిడి మరియు కృత్రిమ శ్వాస ఇచ్చి ప్రాణాలను కాపాడవచ్చు అని ఒక వ్యక్తికి గుండె దడ ఆగినప్పుడు మొదటి కొన్ని క్షణాలు అత్యంత కీలకమైన ఆ సమయములో సీఆర్పీ చేయటం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం రెండు మూడు రెట్లు పెరుగుతుందని అన్నారు ప్రతి ఒక్కరు ఈ ప్రాథమిక నైపుణ్యం నేర్చుకోవాలని సూచించారు ఈ



కార్యక్రమంలో హెచ్ ఓ పద్మ పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ నూర్జహాన్ బేగం నర్సింగ్ ఆఫీసర్లు రత్న మేరీ శివకుమార్ హెల్త్. అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ ఉదయగిరి శ్రీనివాస్ మహిళా ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# క్షేత్ర పాలకుడు ఆంజనేయ స్వామి ఆకు పూజ కార్యక్రమం

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 14 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామములో శ్రీ ఆదివార లక్ష్మీ నరసింహ వేణుగోపాలస్వామి దివ్య క్షేత్రములు ఈరోజు క్షేత్ర పాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృతము అభిషేకము 108 తమలపాకులు ఆకు పూజ గంధం సింధూరం పానకం పండ్లు పులిహోర వడమాల ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సాహిత్య పూజ కార్యక్రమం ఈరోజు ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి సహకరించిన వారు మంచాల శ్రీధర్ కవిత దంపతులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమార్ ఆచార్యులు పి శ్రీనివాసచార్యులు మరియు యరగాని గురవయ్య సురభి సైదులు గుర్రం ఎంకన్న



తోకల సైదులు గువ్వల వీరబాబు గండు వెంకన్న బాల మణికంఠ గువ్వల నరేష్ మరియు లక్ష్మి అనసూయమ్మ ప్రవళిక రమాదేవి ఆలయ సిబ్బంది వై రమేష్ వై ఉపేందర్ తదితర సిబ్బంది అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు

# యువతకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం






లోకేశ్వరం,అక్టోబర్ 14 (నిజం చెపుతాం)లోకేశ్వరం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మరియు కెజిబివి లోకేశ్వరం సంయుక్త ఆధ్వర్యంలో "డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం" ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇంపాక్ట్ ట్రైనర్ వాడేకర్ లక్ష్మణ్ ఆనందితా ఫౌండేషన్ చైర్మన్ నిర్మల్ పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలు జీవితాన్ని ఎలా నాశనం చేస్తాయో, వాటి నుండి దూరంగా ఉండడం ఎంత అవసరమో వివరించారు. అలాగే లక్ష్య సాధన, ఆత్మ నియంత్రణ, మంచి స్నేహ వాతావరణం, సమయపాలన వంటి విలువలను జీవితంలో అలవర్చుకోవాలని విద్యార్థులను ఉద్బోధించారు. ఈ సందర్భంగా గాయకుడు తోట లక్ష్మణ్ తన మధుర గానంతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఆయన పాడిన ప్రేరణాత్మక పాటలకు విద్యార్థులు ఉర్రూతలూగి చప్పట్లు కొడుతూ స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గౌతమ్ , కేజీబివి ఎస్ ఓ అనసూయ , వినోద్ , వెంకటేశ్ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని ప్రశ్నలతో చురుకైన చర్చలు జరిపారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా యువతలో మత్తు పదార్థాల ప్రమాదం పట్ల చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఆనందితా ఫౌండేషన్ మరియు ఇంపాక్ట్ ప్లాట్‌ఫారమ్ తీసుకున్న ఈ ప్రయత్నం ప్రశంసనీయమని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. "డ్రగ్స్ నుండి దూరంగా ఉండండి %-% స్వప్నాల వైపు ముందుకు సాగండి" అనే సందేశంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ప్రిన్సిపాల్ గౌతమ్ తెలిపారు.

# కాంట్రాక్టర్ కి అప్పజెప్పిన ఆలయ డబ్బులు తిరిగి కాంట్రాక్టర్ తో అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి ఆలయ నిదికి అప్పజెప్పాలి

అక్టోబర్ 14 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) సారంగాపూర్ మండలం అడెల్లి పోచమ్మ ఆలయ పునర్నిర్మాణం పేరిట కాంట్రాక్టర్ కి అప్పజెప్పిన ఆలయ డబ్బులు తిరిగి కాంట్రాక్టర్ తో అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి ఆలయ నిదికి అప్పజెప్పాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్ మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. గత ప్రభుత్వంలో అడెల్లి మహా పోచమ్మ ఆలయానికి 6 కోట్ల 60 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.అమ్మవారి ఆలయానికి భక్తులు సమర్పించిన కానుకలు,హుండీ డబ్బుల నుం డి 1 కోటి 58 లక్షలు కాంట్రాక్టర్ కు అప్పజెప్పడం వెనుక ఎవరి ప్రమేయం ఉందని ప్రశ్నించారు. ఇతర జిల్లాల, రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఆలయ ఆవరణలో కనీస సౌకర్యాలు మహిళ భక్తులకు టాయిలెట్స్ లేవు.2 సంవత్సరాలనుండి మూల విరాట్ గెస్ట్ రూమ్ లో ఉంది. గుడి నిర్మాణం పూర్తి అయిన మూల విరాట్ ప్రతిష్టపన ఎందుకు చేస్తలేరు చెప్పాలని డిమాండ్ చేశారు.?లేని యెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు, ఉద్యమాలు చేపడుతామని బీజేపీ నాయకులు హేచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేష్, మండల సీనియర్ నాయకులు సాహెబ్ రావ్, సామల వీరయ్య, చెన్న రాజేశ్వర్, నర్సయ్య, మండల ఉపాధ్యక్షులు తిరుమల చారి, మండల నాయకులు ప్రకాష్, శేఖర్ గౌడ్, కేవ్లా నాయక్, భీమ లింగం, రామారావు, సురేష్, దేవన్న, శేఖర్ యాదవ్, రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలి

**- ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 14 (నిజం చెపుతాం) బిజెపి మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావతి గోవింద నాయక్ ఒక ప్రకటనలో తేలుపారు కేంద్ర ప్రభుత్వం ఓసిలు ఎవరు అడగకముందే ఈడబ్ల్యూఎస్ ఐదు శాతం ఉన్న ఓసీల కోసం 10 శాతం రిజర్వేషన్లు ఇస్తూ పార్లమెంట్ రాజ్యసభ రాష్ట్రపతి ద్వారా ఈడబ్ల్యూఎస్ బిల్ ఆమోదించి వారం పది రోజుల్లో అమలు చేయించిన మోడీ అదే తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించి పంపితే గవర్నర్ దగ్గర ఎందుకు పెండింగ్లో ఉంచారని సూచించారు పార్లమెంట్లో ఆమోదించి రాష్ట్రపతి ద్వారా ఎందుకు ఆమోదించక పోయారని ఎందుకు ఇన్ని రోజులు బీసీ బిల్లు పెండింగ్లో ఉంది మరి మోడీ బీసీ కాదా బిసి రిజర్వేషన్ల బిల్లు దగ్గరుండి పాస్ చేయించాలి కదా అనే అగ్రకుల ఓసి ఈడబ్ల్యూఎస్ బిల్ ఎలా పాస్ చేయించారు బీసీ రిజర్వేషన్ల బిల్లు ఎందుకు చేయిస్తాలేరని పేర్కొన్నారు రాష్ట్ర గవర్నర్ చేత ఆమోదం పొందకుండా అడ్డుకున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం అందుకని రాష్ట్రంలో ఉన్న బిజెపి కేంద్ర మంత్రులు ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలి లేదా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి బీసీ రిజర్వేషన్ 42% ప్రకటించే విధంగా కృషి చేయాలని సూచించారు లేకపోతే రాష్ట్రంలో ఉన్న బీసీ లందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని లేకుంట చేస్తే తప్ప 42% రిజర్వేషన్లు సాధించుకునే పరిస్థితి లేదని అర్థమవుతుందని గోవింద నాయక్ పేర్కొన్నారు

# పత్తి పంట కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 14 (నిజం చెపుతాం)హొహొత్తి పంట కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులు ఆదేశించారు.హొహొహొహొహొమంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పత్తి, సోయాబీన్, మొక్కజొన్న పంటల కొనుగోలు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు.హొహొఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి కొనుగోలు ప్రక్రియను నిర్ణీత సమయానికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. కొనుగోళ్లకు సంబంధించి ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ కోసం 'కపాస్ కిసాన్ యాప్' వినియోగించాలని తెలిపారు. రైతులకు ఈ యాప్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. రైతు వేదికల ద్వారా, గ్రామాల్లో ఏవోలు, ఏఈవోలు రైతులకు ఈ యాప్ వినియోగ విధానాన్ని వివరించాలన్నారు. రైతులు పత్తి కొనుగోలు సంబంధిత సేవల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800-599-5779 లేదా వాట్సప్ నంబర్ 8897281111 ను సంప్రదించి సమాచారం పొందవచ్చని వివరించారు. రైతుల పంటకు ఖచ్చితంగా మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తేమ శాతం విషయంలో రైతులు నష్టపోకుండా వారికి పూర్తి వివరాలు ముందుగానే తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిన్నింగ్ మిల్లులలో అవసరమైన అన్ని వసతులు ఉండేలా చూడాలని, ముఖ్యంగా అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వే బ్రిడ్జిలకు నిర్ణీత గడువులోపే స్టాంపింగ్ చేయించుకోవాలని సూచించారు. రైతులు పంటలు అమ్మిన వెంటనే వారికి నిర్ణీత గడువులోపు డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, మొక్కజొన్న, సోయాబీన్ కొనుగోళ్లలో కూడా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు తమ పంటను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించవద్దని సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు సంబంధించిన 'కపాస్ కిసాన్' యాప్ గోడప్రతులను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు.హొఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మార్కెటింగ్ అధికారి గజానంద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, మార్క్‌ఫెడ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు భీమ్ రెడ్డి, అబ్దుల్ హాదీ, రైతులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల విద్యా బోధనలో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లుబట్టి విక్రమార్క**





ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 14 (నిజం చెపుతాం)బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల విద్యా బోధనలో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లుబట్టి విక్రమార్కబెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పరిస్థితులపై మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ఉన్న సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల విద్యా బోధనలో ఏ విధమైన ఆటంకాలు లేకుండా చూడాలని, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలతో సమన్వయం కలిగి విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఉత్తమ మౌలిక వసతులతో విద్య అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక అధికారులను నియమించనున్నామన్నారు. సంబంధిత శాఖల అధికారులు ఈ పథకం అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, డీఈవో భోజన్న, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల అధికారులు దయానంద్, అంబాజీ, మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయం నుండి కాపాడిన కడెం పోలీసులు

అక్టోబర్ 14 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) కడెం పోలీసుల అప్రమత్తతతో ఇద్దరి ప్రాణాలు కాపాడబడ్డాయి
ప్రాణాపాయం నుండి కాపాడిన కడెం పోలీసుల తక్షణ స్పందనను అభినందించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్

కడెం మండలంలోని లక్ష్మి సాగర్ గోదావరిలో చేపలు పట్టడానికి వెళ్లిన ఇద్దరు వ్యక్తులు ఒడ్డు దగ్గర చిక్కుకుపోయారు. ఈ విషయం తెలిసిన వెంటనే కడెం పోలీసులు వెంటనే స్పందించి, తెప్పలను ఏర్పాటు చేసి వారిని సురక్షితంగా రక్షించారు ప్రమాదంలో చిక్కుకున్న వారిని ప్రాణాపాయం నుండి కాపాడిన కడెం పోలీసుల తక్షణ స్పందనను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ అభినందించారు. ప్రజలకు ఎప్పుడు,ఎక్కడ సహాయం అవసరమైనా నిర్మల్ పోలీస్ వెంటనే అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.



# రోడ్డు సౌకర్యం కల్పించాలంటూ పాపిరెడ్డి నగర్ వాసులు ఆందోళన..

### - కాలనీ అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా

శేరిలింగంపల్లి,అక్టోబర్ 14 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్‌లో రోడ్డు సౌకర్యం కల్పించా లంటూ పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు కాలనీలోని 1827వ నంబర్ ప్లాట్ ఎదుట నిర్వహించిన ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో కాలనీవాసు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బద్దం కొండల్ రెడ్డి మాట్లాడుతూ..పాపిరెడ్డి నగర్‌లో ప్రస్తుతం 50 నుండి 60 వేలమంది ప్రజలు నివసిస్తున్నారు. మౌలిక వసతులలో ముఖ్యమైన రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల వాహనదారులు, విద్యార్థులు, స్కూల్ బస్సులు, అంబులెన్సులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే 1827వ నంబర్ ప్లాట్ యజమానులు రోడ్డును కబ్జా చేసుకొని ప్రహరీగోడ నిర్మించడం వల్ల రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. ఈ విషయాన్ని 2020 నుంచే పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన రాలేదు అని తెలిపారు. జీహెచ్ఎంసీ అధికారులు సమస్యను తూతూ మంత్రంగా చూసి వాయిదా వేస్తున్నారని విమర్శించిన ఆయన హైడ్రా కమిషనర్ రంగనాథ్ మా ఆవేదనను అర్థం చేసుకొని కబ్జా ప్రహరీగోడను తొలగించి రోడ్డు సౌకర్యం కల్పించాలి అని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి రెడ్డి, బసవరాజు, కుమార్, శ్రీనివాస్, స్థానిక మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మహబూబాబాదు నియోజకవర్గంలో నిర్వహించిన కార్యకర్తల అభిప్రాయ సేకరణ కార్యక్రమం

షాద్ నగర్ అక్టోబర్ 14( నిజం చెపుతాం)బీ డిసిసి అధ్యక్షుడి ఎన్నిక కోసం అధిష్టానం చేపట్టిన సంఘటన్ సృజన్ అభియాన్...తెలంగాణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...పార్టీని సంస్థగత పునర్నిర్మాణంలో భాగంగా నూతన డీసీసీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియను పార్టీ ప్రారంభించిందని పేర్కొన్నారు. కావున పార్టీనీ మరింత బలోపేతం చేయగల సామర్థ్యం ఉన్న అభ్యర్థిని ప్రతిపాదించాలని అన్నారు. ఈ సందర్భంగా అబ్జర్వర్లు మీడియా సమక్షంలో డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు ఫారమ్‌ను విడుదల చేశారు. ఆతర్వాత అబ్జర్వర్లు స్థానిక నాయకులతో ముఖాముఖిగా చర్చించి, డీసీసీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల అభ్యర్థుల అభిప్రాయాలు, సూచనలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ ప్రధాన అబ్జర్వర్ మరియు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్, స్థానిక మహబూబాబాద్



శాసనసభ్యులు డా.మురళి నాయక్ , జిల్లా భరత్ చంద్రా రెడ్డి, టీపీసీసీ ప్రతినిధులు ఎం.డి. అవేజ్, ఇందిరా రావు, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, జిల్లా స్థాయి నాయకులు, షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన నర్సప్ప గూడ మాజీ సర్పంచ్ కృష్ణా, సీతారాం,శివ (చేగూర్) పాల్గొన్నారు...

# బాల్యవివాహాలు వద్దు.. చక్కని చదువులు ముద్దు..

చించోడులో పాఠశాలలో పోషణ మాసం కార్యక్రమం

షాద్ నగర్ అక్టోబర్ 14 (నిజం చెపుతాం )బీ

చిన్నతనంలోనే అమ్మాయిలకు వివాహాలు చేసి వారి జీవితాలను నాశనం చేయకుండా, చక్కని చదువులతో వారిని ముందుకు నడిపించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపి ఉదయ సూచించారు. ఫరూక్ నగర్ మండలం చించోడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూపర్ వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో బాలబాలికలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ అంగన్వాడీ ఆహ్వాన కార్యక్రమం, అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం స్థానికంగా దొరికే వస్తువులతో వివిధ పోషకాహార పదార్థాలను తయారు చేసి ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, బాలికలు, చిన్నారులు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. గర్భిణీలకు ఆహార పదార్థాల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్. విజయలక్ష్మి సంపూర్ణ ఆరోగ్యం గురించి చేపట్టవలసిన జాగ్రత్తలు వివరించారు.




ఎంఈఓ మనోహర్ ,చించోడు పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ స్రవంతి,హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం రామచందర్, ప్రగతి ఎన్జీవో టీంకు చెందిన నవ్య, తులసి ,శ్రీకాంత్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# ప్రజా శ్రేయస్సు నా లక్ష్యం

### - జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్

నిజం చెబుతాం అక్టోబర్ 14 (కడ్తాల్) : కడ్తాల్ పట్టణంలో గల శ్రీశైలం రహదారి ప్రజా చౌరస్తా పై ఉన్న మురికి కాలువ పై కప్పు మరియు పైపు లైను లేక పోవడంతో దుర్వాసన రావడం వలన ప్రజలు ప్రమాదానికి గురి అవుతారని గతంలో తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు జాతీయ బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకోని కడ్తాల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అల్లాజీ స్పందించి నిన్న పనులను ప్రారంభించిన సందర్భంగా అట్టి పనులను పరిశీలించి పనులలో నాన్యత ఉండాలని సూచించారు. ప్రజలకు



అవసరం వచ్చే ప్రతి పనిలో అందరం భాగస్వాములం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యామ మహేష్, గ్రామ పంచాయతీ కార్మికులు బోవాని కుమార్, ముత్తి అంజయ్య గ,దేవర కొండ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 10వేల ఆర్థిక సాయం

నిజం చెబుతాం అక్టోబర్ 14 (కడ్తాల్) : కడ్తాల్ మండలంలోని ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిట బుల్ ట్రస్ట్ 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీదిగా ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ అందించారు. గానుగమర్ల తండ గ్రామపంచాయతీ కి చెందిన నేనవత్ సోమ్లా హార్ట్ ఎటాక్ తో ఈరోజు ఉదయం ఎనిమిది గంటలకు మరణించారు. వారి పార్థవ దేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. సోమ్లా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం వారికి ట్రస్టు ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా నిన్న సాయంత్రం కడ్తాల్ గ్రామానికి చెందిన జల్కం శేఖర్ యాక్సిడెంట్లో మరణించారు. వారి కుటుంబానికి పరామర్శించి ట్రస్టు ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ముదివెన్ గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కాశీనాథ్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి పరామర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహారెడ్డి హరిచంద్ నాయక్ డైరెక్టర్ జోగు వీరయ్య సేవ్య నాయక్ వెంకటయ్య నాయకులు శ్రీను నాయక్ పొట్టి శీను వినోద్ గోపాల్ హెచ్ఆర్ మహేష్ శంకరయ్య సక్రు సిహెచ్ మహేష్ శ్రీకాంత్ చందర్ శంకర్ నాయక్ వెంకటేష్ ముత్యాలు బిక్షపతి సురేష్ రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా మారబోయిన బహ్మిక్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు.

శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి మసీద్ బండ యువ నాయకులు మారబోయిన రవియాదవ్ అన్న ముద్దుల తనయుడు మారబోయిన బహ్మిక్ యాదవ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీ నాన్న అడుగులో అడుగులు వేస్తూ ఆయన ప్రజలకు చేసే మంచి సేవ కార్యక్రమాలలో మీరు కూడా మీ వంతు పాత్ర



పోషిస్తూ బంగారు శేరిలింగంపల్లి అభివృద్దే లక్షంగా ముందుకు అడుగులు వేస్తూ మీ అమ్మ నాన్న, మరియు ప్రజల ఆశీర్వాద్దాలతో నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో వర్ధిల్లు. మీ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కే ఎన్ రాములు, వడ్డే శ్రీనివాస్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్ సీనియర్ నాయకులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్(గుండె,ఊపిరితిత్తుల పునర్జీవనం) పై అవగాహన కార్యక్రమం

గరిడేపల్లి అక్టోబర్ 14(నిజం చెపుతాం) మంగళవారం రోజు గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గరిడేపల్లి జెడ్ పి హెచ్ ఎస్ మరియు కేజీబీవీ నందు డాక్టర్ వి నరేష్ ఆధ్వర్యంలో సి పి ఆర్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి వంద మరణాల్లో పది మరణాలు గుండెపోటుతో మరణిస్తున్నారన్నారు. గుండెపోటు వచ్చిన సమయంలో సి పి ఆర్ చేసినట్లయితే గుండె, ఊపిరితిత్తుల పునర్జీవనం జరిగి వారు బతకడానికి అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవాలన్నారు. నడక, వ్యాయామం,యోగ, మెడిటేషన్, శారీరక శ్రమ చేయాలన్నారు. ఒత్తిడికి గురి కాకుండా ఉండాలన్నారు. ఆహారంలో జంక్ ఫుడ్ తీసుకోవద్దన్నారు. సిపిఆర్ పైన ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్.అంజయ్య ఎం ఎల్ హెచ్ పి అశోక్, ఉపాధ్యాయులు సాయిలు, ఏఎన్ఎం అంజలి ఆశా కార్యకర్తలు ఉమా, ఉపేంద్ర, సైదమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.



# వేపల సింగారం గ్రామంలో క్షయ వ్యాధి పై అవగాహన సదస్సు

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 14 నిజం చెపుతాను న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో రేపు గ్రామపంచాయతీ ఆవరణము నందు క్షయ వ్యాధి యందు లింగగిరి వైద్య అధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధికి సంబంధించి %ఇ తీఎ% పరీక్షలు తేవడ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది కావున సంబంధిత పరీక్షలు చేయించుకునేవారు రేపు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ఆధార్ కార్డు ఫోన్ తీసుకొని వస్తే పరీక్షలు చేస్తారని గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తెలపడం జరిగింది కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

# లింగాల ప్రాథమిక పాఠశాల లో టై బెల్టు ఐడి కార్డు పంపిణీ

### - విద్యార్థులకు టై, బెల్టు, ఐడి కార్డులు పంపిణీ చేసిన దాత లింగాల కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ కే సి రెడ్డి కోటిరెడ్డి

పెన్ పహాడ్ అక్టోబర్ 14. నిజం చెబుతాం న్యూస్విద్యార్థులు దాతలు అందించే సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు బుడిగం కోటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న సుమారు 50 మంది విద్యార్థులకు ఐదువేల రూపాయల విలువ కలిగిన టై, బెల్టు,



కార్డులను బి ఆర్ ఎస్ నాయకుడు , దాత స్థానిక కనకదుర్గ దేవాలయ కమిటీ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గోవింద్, సతీష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు...

# గ్రామీణ తపాల ఉద్యోగుల ధర్నాను విజయవంతం చేయాలి

### - ఏ ఐ జి డి ఎస్ యు డివిజన్ కార్యదర్శి నాగరాజు



పెన్ పహాడ్ అక్టోబర్ 14 నిజం చెపుతాం న్యూస్:ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎస్ఎస్ మహదేవయ్యను విధుల నుండి తొలగించడం పట్ల కేంద్ర సంఘం నాయకుల పిలుపుమేరకు మూడంచెల నిరసనల్లో భాగంగా నేడు సూర్యాపేట పోస్టల్ డివిజన్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని గ్రామీణ తపాల ఉద్యోగులు విజయవంతం చేయాలని ఏ ఐ జి డి ఎస్ యు డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు సి ఎచ్ పుల్లారావు,జి నాగరాజు కోరారు సోమవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యల పట్ల నిరంతరం అందుబాటులో ఉండి ఉద్యమించే కేంద్ర సంఘం జనరల్ సెక్రెటరీ ఎస్ఎస్ మహాదేవయ్య కమలేష్ చంద్ర కమిటీ సానుకూల సిఫారసులను గ్రామీణ తపాల ఉద్యోగులకు అమలు చేయాలని 2023 డిసెంబర్ 12 నుండి 15 వరకు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా ఆనాడు సమ్మెను విరమింప చేయడానికి రెండు వేల మంది గ్రామీణ తపాల ఉద్యోగులను టెర్మినేట్ చేసిన ఉన్నతాధికారులు వారిని విధుల్లో చేర్చుకోవాలని పోరాటం చేసి అందర్నీ విధుల్లో చేరేటందుకు కృషి చేసిన యూనియన్ నాయకుడైన మహాదేవయ్యను విధులు నుండి తొలగించడం కక్ష సాధింపు చర్యని అన్నారు ఈ విషయంపై ఈనెల 22న సర్కిల్ కార్యాలయం ధర్నా కార్యక్రమం ఉంటుందని గ్రామీణ తపాలా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు..



# ఆరోగ్య సంరక్షణకు ఆహార నియమాలు పాటించాలి

### -ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్

తొర్రూరు అక్టోబర్ 14 (నిజం చెప్పుతాం)నేటి పరిస్థితుల్లో ఆరోగ్య సంరక్షణ కొరకు ఆహార నియమాలు పాటించాలని మహబూబాబాద్ జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బ తండలో మహబూబాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో 4వ రోజు ప్రత్యేక శిధిరంలో భాగంగా మంగళవారం ఉదయం శారీరక వ్యాయామ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దుబ్బ తండాలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్, మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ఒ. స్రవంతి లు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో ఆహార నియమాలు పాటించాలని, ఆరోగ్యమే అసలైన సంపదని, యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే శారీరక, మానసిక ఆరోగ్యం కలిగి ఉండాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని, పరిశుభ్రత, నీటి సంరక్షణ, మరియు వ్యాధుల వ్యాప్తి మరియు నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మితాహారం, వ్యాయామంతో శరీరం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో ఉండాలని, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని,మంచి ఆరోగ్యానికి ఆహార




అలవాట్లే ప్రధానమని,ఆహార అలవాట్లు,ప్రతి రోజు వ్యాయామం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. షుగర్, బరువు, హిమోగ్లోబిన్, బీపీ, మరియు సాధారణ ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. డాక్టర్లు ప్రజలకు ఆరోగ్య రక్షణకు సంబంధించిన సలహాలు ఇవ్వడమే కాకుండా సమతుల్య ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, శుభ్రమైన నీరు త్రాగడం వంటి అలవాట్లను అలవరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రజిని, ఏఎన్ఎం శ్రీలత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఝాన్సీ, త్రిష, నవ్య, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు




తొర్రూరు అక్టోబర్ 14(నిజం చెప్పుతాం) లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో మంగళవారం క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.పట్టణ కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్ లో బియ్యం నిత్యవసర సరుకులు, ఖానాపురం పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, పలకలు, బలపాలు, వాటర్ బాటిల్ లు, కుమ్మరి కుంట్ల పాఠశాలలో బ్యాగ్స్, ఆల్ ఇన్ వన్ పుస్తకాలు, హమాలి కూలీలకు టీ షర్ట్ లు పంపిణీ చేశారు.అంబేద్కర్ క్రాస్ రోడ్డులో అన్న ప్రసాద వితరణ, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నప్రసాద,మందుల పంపిణీ చేసి డాక్టర్లను సన్మానం చేశారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రామ నరసయ్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ప్రతినిధుల జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ జిఎంటి కోఆర్డినేటర్ లయన్ వెంకటరెడ్డి,లయన్ ఎవల్యూషన్ చైర్మన్ రేగురి వెంకన్న, ఆర్ సి దామెర సరేష్, జెడ్ సి చిదిరాల నవీన్, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్,క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మూత

**- లక్షల రూపాయల ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగము.**
**- మండల విద్యాధికారుల నిర్లక్ష్యం**
**- విద్యార్థుల జీవితాలతో చెలగాటం.**






డిండి అక్టోబర్ 14 నిజంచెపుతాం:డిండి మండలము ఖానా పూర్ గ్రామపంచాయతి పరిధిలో ప్రాథమిక పాఠశాల మూతబడి విద్యార్థులకు చదువులకు దూరమై కొదవరినట్టు కనిపిస్తున్నది. వివరాలలోనికి వెళితే డిండి మండలమునందలి ఖానాపూర్ గ్రామపంచాయతీ. గత ప్రభుత్వములో లక్షలు పెట్టి ఇంతకుముందు వున్న బిల్డింగ్ సరిపోవడంలేదని ఉపాధ్యాయులు కోరగా,కొత్త బిల్డింగ్ ను ప్రభుత్వం కట్టించిన, ఉపాధ్యాయులు లేక (సమయానికి రాక)పాఠశాల మూసివేయడంతో అందులో ఉన్న విద్యార్థులు ప్రత్యామ్నాయంగా వేరే పాఠశాలకు వెళ్లి చదువుకుంటున్నారు. ఈ విధంగా చాలా చోట్ల ప్రభుత్వ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని తెలుస్తోంది.మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చుట్టపు చూపుగా పాఠశాలలకు హాజరవుతున్నట్లు తెలుస్తోంది. మండలంలో పనిచేస్తున్న కొందరు ఉపాధ్యాయులు ప్రైవేట్ వ్యాపార సంస్థలలో చేరి విధులకు డుమ్మా కొడుతున్నారని వినికిడి.వివిధ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఉదయం 9 గంటలకు పాఠశాలకు వచ్చి హాజరై అరగంట తర్వాత వెళ్లిపోయి సాయంత్రం నాలుగు గంటలకు వచ్చి విధులను నిర్వహించినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. దీనికి ప్రధాన కారణం ఎంఈఓ పర్యవేక్షణ కొరవడినట్లుగా ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా విద్యాధికారులు వెంటనే స్పందించి మండలంలోని అన్ని పాఠశాలను క్షుణ్ణంగా పరీక్షించాలని విధులపట్ల ఎవరైతే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రాణా ప్రతాప్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా దుగ్గొండి మండల పర్యటన





నర్సంపేట అక్టోబర్ 14 (నిజం న్యూస్):భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు నర్సంపేట నియోజకవర్గంలో చేపట్టిన 30 రోజుల పర్యటనలో భాగంగా ఈ రోజు లిదుగ్గొండి మండలం (ముద్దునూరు ఎంపీటీసీ పరిధి)లిలో పర్యటించారు. ఈ సందర్భంగా ముద్దునూరు ఎంపీటీసీ స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంను బీజేపీ మండల అధ్యక్షులు నెదురు రాజేందర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న రాణా ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుత"స్థానిక సంస్థల ఎన్నికలు కోర్టు తీర్పు కారణంగా వాయిదా పడ్డప్పటికీ, ఎప్పుడైనా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అందువల్ల కార్యకర్తలు ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం ప్రజలను హామీలతో మోసం చేశాయి. కానీ మన భారతీయ జనతా పార్టీ ప్రజలకు సేవ చేయడానికి, దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పథకాలను గ్రామీణ స్థాయికి చేర్చేందుకు కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు. తదుపరి గ్రామస్థాయిలో కార్యకర్తల సమావేశాలు నిర్వహించి, పోటీ చేసే అభ్యర్థులను తీర్మానం చేసి ప్రతిపాదించారు.
ఏ రిజర్వేషన్ వచ్చినా అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని, గెలుపు లక్ష్యంగా అందరూ సమన్వయంతో పని చేయాలి అని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెల్పూరి రాజు, గంగిడి మహేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు కథాతబాజీ చిరంజీవి, కొండపాక మధు, బీజేవైఎం మండల అధ్యక్షులు ఈర సందీప్, అలాగే ఎడ్ల శశిధర్ రెడ్డి, మోకిడే ప్రభాకర్, అన్న లింగన్న, ఏరుకొండ కర్ణాకర్ తదితర బీజేపీ సీనియర్ నాయకులు, మోర్చా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో గ్రామసభ




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... అక్టోబర్ 15..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2026-2027 ఆర్థిక సంవత్సరానికి కార్మికులకు పనులు కల్పించే లక్ష్యంతో గ్రామ సభ నిర్వహించారు రాబోయే సంవత్సరానికి లేబర్ బడ్జెట్ ప్రకారం 66 లక్షలు పనులు గుర్తించినట్లు ఎ.పి.ఓ కె.లక్ష్మిగణపతి తెలియజేసారు.ఈ సందర్బంగాసర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో గ్రామస్థులు ఆత్మనిర్భర్ సంకల్ప ప్రతిజ్ఞ చేసి ప్రతీ ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం సర్పంచ్ జీఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రజలకు అవగాహన కలుగజేసారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖుడు చింతపల్లి వీరభద్రరావు, పంచాయతీ సెక్రెటరీ సబ్బెళ్ల ప్రసాద్ రెడ్డి, వీఆర్వో నరహరశెట్టి సత్తిబాబు, సచివాలయం సిబ్బంది వార్డు సభ్యులు పాల్గొన్నారు .

# నేరం చేసే వాళ్లకు శిక్ష పడేలా కఠినమైన చట్టం తేవాలి

**- ఎంబి బాలకృష్ణ**



జడ్చర్ల అక్టోబర్ 14 (నిజం చెపుతాం)ప్రతిరోజు ఏదోఒక చోటా రేపులు చరుగుతున్నాయని పేపర్ లలో చూ స్తూ, టీవీలలో వింటూ వున్నాం, చివ రికి యిది మామూలు వ్యవహారం లా గా మారి పోయింది.భార్యా భర్త కలి సి బయటికి వెళ్లా లంటే కూడాభద్రత భయం లేకుండా పో యింది, ఏదోఒక దగ్గరా,యెప్పుడో ఒకసారి అనిఅన్న ట్లుగా లేదు, ప్రతి నిత్యం ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి,వీటిపై రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం సీరి యస్ గా ఆలోచించి ఇలాంటి లైంగిక వేధింపులకు స్వస్తిచెప్పే విదం గా కటినమైన చట్టం చేయాలి, అటు వంటి బేకార్ గాళను రుజువైన వెంట నే అలాంటి కోరికలు రాకుండా సంసా రానికి పనికి రాకుం డా ఆపరేషన్ ద్వారా నపూంసకు లుగా మార్చి పెద్ద నరం కట్ చేసి ఆ పనికి పనికి రాకుం డా చేయాలి, ఆవి ధంగా చేసిన ట్ల యితే భయపడి ఇలాంటి బల వంత పు పను లు తగ్గుతాయని, ఈవిధం గా చట్టం చేసి ఆడవాళ రక్షణ చట్టం గా నామకరణంతో ఆడ వాళ ప్రాణ మాన బంగాలనుం డి కాపాడా లని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకువిజ్ఞప్తి చేస్తున్నా ను, ఒక వేళ ప్రభుత్వాలు నిర్ల క్ష్యం చేస్తే, ఆడవాళ రక్షణ దళం ఏర్పాటు చేసి ఈకార్య క్రమంఅమలు చేసి చూపిస్తా మని ప్రభుత్వాలకు తెలియ చేస్తున్నను,

# ఆర్డిఓ అఖిల సీనియర్ నేత సత్యం ఆధ్వర్యంలో జీఎస్టీ 2.%హా% సమీక్షా సమావేశం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... అక్టోబర్ 14 నిజం చెపుతాం న్యూస్... నూతన జీఎస్టీ విధానంతో భవన నిర్మాణ రంగ వినియోగదారులకు, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, కూటమి సీనియర్ నేత వాసంశెట్టి సత్యం, కమర్షియల్ టాక్స్ జేసీ రవికాంత్ పేర్కొన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎన్ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం జీఎస్టీ తగ్గింపు అవగాహన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో అఖిల మాట్లాడుతూ .. జివిస్టి నూతన విధానాన్ని, ప్రభుత్వ ఉద్దేశాన్ని సభలో వివరించారు. ఒక దేశం ఒక పన్ను నినాదంతో ఎన్డీఏ ప్రభుత్వం జివిస్టి తగ్గింపు సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ముఖ్యంగా భవన నిర్మాణ రంగంలో ఉన్నవారికి జివిస్టి తగ్గింపు స్వాంతన కలిగిస్తుందన్నారు. 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకుంటే సుమారుగా రూ. 1.5 లక్షలు ఆదా అవుతుందన్నారు. గతంలో 4 స్లాబులుగా ఉన్న జీఎస్టీ ను 2 స్లాబ్ లుగా సంస్కరించి అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా%అ% తీసుకొచ్చారన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సూపర్ జివిస్టి - సూపర్ సేవింగ్స్ పట్ల అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించే నిమిత్తం ప్రభుత్వం అవగాహన సదస్సులు, ఇంటింట ప్రచారం, ర్యాలీలు నిర్వహిస్తుందన్నారు. అంతిమంగా జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు కలిగే లాభాలను, చేకూరే ప్రయోజనాలను తెలియజేయడమే లక్ష్యం అన్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో ఒక నూతన అధ్యయమని పేర్కొన్నారు. విద్యా, వైద్యం కు సంబంధించిన వస్తువులపై పూర్తి రాయితీ ఇచ్చిందన్నారు. కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ సిహెచ్ రవి కాంత్ మాట్లాడుతూ... భవన నిర్మాణ రంగం, వ్యవసాయ యంత్రాలు, ఆక్వా కల్చర్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ప్రతి వస్తువుపై జీఎస్టీ తగ్గించి నూతన జివిస్టి 2.0 అమలు చేయడం జరుగుతుందన్నారు. జివిస్టి స్లాబ్ నూతన విధానంతో వ్యాపారాలకు, అమ్మకాలు పెరుగుదల, నిర్మాణ ఖర్చులు తగ్గుదల జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జివిస్టి అసిస్టెంట్ కమిషనర్ పి సత్యనారాయణ, మున్సిపల్ డిఈ శ్రీకాంత్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొవ్వూరి తాతారెడ్డి, సెక్రటరీ సత్తిబాబు, ఎస్ కె పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, కూటమి పార్టీ నాయకులు చందమామ వాసు, కడియాల రాఘవన్, కవల. నానాజీ, మేడిశెట్టి శేషారావు, మేడిశెట్టి సూర్యనారాయణ, నారపురెడ్డి బలరాం, తాడి శ్రీనివాస్, జాస్తి విజయలక్ష్మి, వయిట్ల గజలక్ష్మి,బళ్ళలక్ష్మి, భవన నిర్మాణ ప్రతినిధులు, చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపార ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో రాచకొండ పోలీసుల అవగాహన సదస్సు




ఆలేరు అక్టోబర్ 14 (నిజం చెపుతాం) రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,రాచకొండ యస్.ఓ.టి.ఎల్.బి.నగర్ ఇన్‌చార్జ్ అదనపు డి.సి.పీ.యం.డి. షాకీర్ హుసేన్ సూచనలతో,రాచకొండ ఏ.హెచ్.టి.యు. ( ఆధ్వర్యంలో ఆలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల జిల్లా పరిషత్ హై స్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో రాచకొండ ఏ.హెచ్.టి.యు. ఎస్.ఐ. యం.డి. ఖలీల్ అహ్మద్,మహిళా ఎఎస్.ఐ.మీనా కుమారి,పీసీ భాను ప్రసాద్,ఎస్‌పీవో అరుణ,ఆలేరు ఎస్ఐ.వినయ్ మరియు ఆలేరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.సదస్సులో ఎస్.ఐ. యం.డి. ఖలీల్ అహ్మద్ విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల కార్మికత్వం,నిర్బంధ కార్మికత్వం,బాల్య వివాహాలు,బాలికలపై లైంగిక వేధింపులు,మానవ అక్రమ రవాణా,సైబర్ నేరాలు,అవయవాల అక్రమ మార్పిడి వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే మహిళలు, బాలికల భద్రత కోసం %ు-ఘటవ% యాప్ వినియోగం, రోడ్డు భద్రత, మత్తు పదార్థాల ప్రమాదాలు, అలాగే కొత్త చట్టాలు భారతీయ న్యాయ సంహిత (%దీఞ%), భారతీయ నాగరిక సురక్ష అధినియమం (%దీూా%), భారతీయ సాక్ష్యా అధినియమం (%దీజుదీ%) పై వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఉపయోగించగల హెల్ప్‌లైన్ నంబర్లను కూడా వివరించారు. ప్రస్తుతం అన్ని అత్యవసర సేవల కోసం ఒకే నంబర్ 112 అందుబాటులో ఉందని,ఇది వేగంగా మరియు సమర్థవంతంగా స్పందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మంజుల,ఉపాధ్యాయులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డా.బీఆర్.అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ

**- ఆర్డీవో ఎస్ మల్లి బాబు.**




కాకినాడ, అక్టోబర్ 14 (నిజం ప్రతినిధి):కాకినాడ రూరల్ మండలం పీ. వెంకటాపురంలోని డా.బీఆర్.అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాల వసతి గృహాన్ని మంగళవారం కాకినాడ ఆర్డీవో, కాకినాడ రూరల్ నియోజకవర్గం ప్రత్యేక అధికారి ఎస్.మల్లి బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సదుపాయాల తీరుతెన్నులను పరిశీలించారు. వసతి గృహం అధికారులు, పాఠశాల సిబ్బందితో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. విద్యార్థినిలతో మాట్లాడి వసతి గృహంలోని సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాకినాడ రూరల్ మండలం పీ.వెంకటాపురంలోని డా.బీఆర్.అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాల వసతి గృహాన్ని సందర్శించి, విద్యార్థినులకు అందుతున్న సదుపాయాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థినిలకు తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం ప్రతిరోజు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. ప్రాముఖ్యంగా వసతి గృహం పరిసరాలు, మరుగుదొడ్లలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్నారు. వసతి గృహం భవనాలను పరిశీలించి అవసరమైన మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపించాలని ఆర్డీవో ఎస్ మల్లి బాబు.. వసతి గృహ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డీవో వెంట కాకినాడ రూరల్ మండలం ఎంపీడీవో సతీష్, తహసీల్దార్ ఎస్ఎల్ఎన్.కుమారి, ప్రిన్సిపాల్ సీహెచ్ మేరి గ్రేస్ పరిమళ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగంపేట లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




చందుర్తి అక్టోబర్ 14(నిజం న్యూస్): చందుర్తి మండలం లోని లింగంపేట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు లింగంపేట కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శీనన్న సహకారంతో చెక్కులు మంజూరు చేయడం జరిగింది. కొత్తపెల్లి లావణ్య, గుడిసె రాములు, బండారు నరసవ్వ, మేకల పవిత్ర, యన్నం భవాని లబ్ధిదారులకు మొత్తం రూపాయలు 1,92,500 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏనుగుల కృష్ణ, ఇందూరి రాజు, బండారి శేఖర్, తర్రే గణేష్, ఇరుమల్ల నాగరాజు, గుడిసె నర్సయ్య, ఈగ రాజేశం, మేకల వెంకటేశం, పాశం లక్ష్మీనారాయణ, కొత్తపెల్లి రామచంద్రం, శేఖర్, భూమయ్య, గుంట మనోజ్, శ్రీనివాస్, లింగాల ప్రభాకర్, తర్రే లక్ష్మీ రాజం, బుర్ర సురేష్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిగ్నల్ సరిగ్గా లేక ప్రజలు ఇబ్బందులు



అక్టోబర్ 14 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) సిగ్నల్ లైట్లు సరిగ్గా వెలగక ప్రజలు అయోమయం అసలే జిల్లా మార్గం అందులోనూ ప్రధాన రహదారి గుండా అస్తమానం ట్రాఫిక్ రద్దీగా ఉండే బాగులవాడ (జడ్జి కాన్ జయశంకర్ చౌరస్తా) గవర్నమెంట్ పిల్లల హాస్పిటల్ చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సిగ్నల్ రెడ్ లైట్ సరిగ్గా వెలగక ప్రజలు అయోమయంలో పడుతున్నారు రెండు దార్లగుండా ప్రజలు ఒకేసారి వెళ్లడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అధికారులు ఈ సమస్యని తొందరగా తగిన విధంగా సిగ్నల్ లైట్ ని లైన్ సరిగ్గా వచ్చేలా బాగు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు

# ఫాసిజం ఆధునిక కాలపు పెడధోరణి

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఫాసిస్టు శక్తులు చెలరేగుతున్నాయి. ఆ శక్తులు బలపడిన దేశాల జాబితాలో భారతదేశం కూడా ఉంది. ఇక్కడ ఫాసిస్టు హిందూత్వ శక్తులు బలపడడమే కాక ఒక దశాబ్దానికి పైగా అధికారాన్ని కూడా చెలాయిస్తున్నారు. మైనారిటీలు "పరాయివారు" అని వారి పట్ల మెజారిటీ మతస్తులలో విద్వేష భావనలను రెచ్చగొట్టి, రాజ్యాంగం నిర్దేశించిన లౌకిక, ప్రజాస్వామిక స్వభావాన్ని నాశనం చేస్తున్న ఈ "హిందూ ఆధిక్య ధోరణి" ఇలా పేట్రేగిపోతుండడం పట్ల దేశంలోని ఉదారవాదులు, అభ్యుదయవాదులు తీవ్రంగా కలత చెందుతున్నారు. ఈ పరిణామం వెనుక కారణాలను విశ్లేషిస్తున్నారు. ఈ ఫాసిస్టు ధోరణి తలెత్తడం వెనుక పలు కారణాలు కనిపిస్తున్నాయి. ఆర్.ఎస్.ఎస్ భారీ ఎత్తున విద్యా సంస్థలను స్థాపించి వాటి ద్వారా చిన్నతనం నుంచీ విషపూరితమైన మతోన్మాద భావజాలాన్ని ఎక్కిస్తున్నది. బాబ్రీ మసీద్ ఉద్యమం ద్వారా మెజారిటీ మతస్తులలో చాలా శక్తివంతంగా మతోన్మాద–ఫాసిస్టు ధోరణిని రాజేసింది. ఆ ఉద్యమం 400 సంవత్సరాలనాటి మసీదును ధ్వంసం చేసి ఆ తర్వాత అక్కడ ఒక దేవాలయాన్ని నిర్మించడానికి దారి తీసింది. వలస పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమం ద్వారా ప్రజానీకంలో వ్యాపించిన లౌకిక విలువలు క్రమంగా పలచబడ్డాయి. దేశ విభజన సందర్భంగా జరిగిన ఘర్షణల వారసత్వాన్ని ఆధారం చేసుకుని దేశంలో మత ప్రాతిపదికన ప్రజానీకాన్ని విభజించేందుకు పూనుకున్నారు. ఈ విషయమై జరుగుతున్న చర్చ యావత్తూ హిందూత్వ ధోరణిని కేవలం ఒక చారిత్రిక ధోరణిగానే పరిగణిస్తోంది. 'భారతదేశంలో భిన్న మతాల, సంస్కృతుల సమ్మేళనంతో సాగుతున్న సమాజం ఇప్పటికీ ప్రజల్లో మత విద్వేష చీలికలను పూర్తిగా వదిలించుకోలేకపోయింది. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, స్వాతంత్ర్యం తర్వాత రూపొందిన రాజ్యాంగం భిన్న మతాల, విశ్వాసాల, సంస్కృతులతో కూడినదిగా భారతదేశం ఉండాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశాయి. ఐనప్పటికీ, మత ప్రాతిపదికన విద్వేష రాజకీయాలను నడిపే అవకాశం హిందూత్వ శక్తులకు ఉన్నది అంటే దానికి కారణం ప్రజల్లో ఇంకా మత ప్రాతిపదికన చీలికలు కొనసాగుతూ వుండడమే.' ఇలా భారతదేశ చారిత్రిక పరిణామ క్రమంలో తలెత్తిన ధోరణిగా హిందూత్వను పరిగణించడం జరుగుతోంది. ఈ విశ్లేషణలో చాలా లోతైన పరిశీలన ఉన్నప్పటికీ, అది అసంపూర్ణమైనదిగానే ఉంది. వర్తమాన కాలంలో హిందూత్వ అనేది బలంగా పెరగడం అనేది ప్రపంచవ్యాప్తంగా ఫాసిజం బలపడుతున్న క్రమంలో ఒక భాగం అని ఈ విశ్లేషణ పరిగణించడం లేదు. అర్జెంటీనాలో మిలెయి, ఇటలీలో మెలొని, హంగేరీలో ఓర్బన్, అమెరికాలో ట్రంప్, ఇండియాలో మోడీ, టర్కీలో ఎర్డగాన్, ఇజ్రాయిల్‌లో నెతన్యాహు (ఇతగాడు తక్కినవాళ్ళకన్నా అదనంగా అసహ్యాకర, వికృత స్వభావం కలిగివున్నాడు) %–% వీళ్ళందరిలోనూ ఒక ఉమ్మడి లక్షణం ఉంది. వీళ్ళంతా ప్రపంచవ్యాప్తంగా ఆధిక్యతను సాధిస్తున్న ఫాసిస్టు శక్తులలో భాగం. ఇంకా కొన్ని దేశాల్లో వీళ్ళు ఇంకా అధికారంలోకి రాలేకపోయినప్పటికీ, అధికార పీఠం చేరువలో ఉన్నారు. ఫ్రాన్స్‌లో మెరైన్ లీ పెన్, జర్మనీలో ఎఎఫ్‌డి పార్టీ అటువంటివే. ఇంత బలంగా ఈ ఫాసిస్టు శక్తులు విజృంభించడం ఈ మధ్య కాలంలో మనం ఎన్నడూ చూడలేదు. అందుచేత హిందూత్వ శక్తుల పెరుగుదల కేవలం ఇండియాకే పరిమితమైన ఒక ప్రత్యేక ధోరణిగా పరిగణించడం వలన సమగ్రమైన వివరణ రాదు. ఈ విశ్లేషణలో మరొక అసమగ్రత ఉంది. దీని వెనుక ఎటువంటి వర్గ ప్రాతిపదికా లేకపోవడమే ఆ అసమగ్రతకు కారణం. సాంప్రదాయకంగా హిందూత్వ శక్తులను సమర్థిస్తూ వచ్చిన వర్గాలుగా దుకాణదారులు, చిన్న వ్యాపారులు, పెటీ బూర్జువా వర్గంగా పరిగణించబడే ఇతరులు ఉంటూవచ్చారు. ఇప్పుడు హిందూత్వ శక్తులు అధికారంలో ఉన్నాయి కనుక ఈ పెటీ బూర్జువా వర్గం అధికారాన్ని చేజిక్కించుకుంది అని అనుకోగలమా? వర్గ ప్రాతిపదికన హిందూత్వ శక్తులు అధికారంలోకి రావడాన్ని ఏవిధంగా వివరించగలం? ఈ రెండు రకాల అసమగ్రతలనూ అధిగమించాలంటే ముందు మనం ఈ హిందూత్వ అనే ధోరణిని పూర్తిగా ఆధునిక కాలానికి చెందిన ధోరణిగా గుర్తించాలి. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న ఆధునిక ఫాసిస్టు ధోరణికి చెందిన భారతీయ రూపంగా మనం హిందూత్వను గుర్తించాలి. ఈ హిందూత్వ వాదులు హేతుబద్ధతను పూర్తిగా విడిచిపెట్టేశారు. గతంలో జరిగినట్టుగా వాళ్ళు చెప్తున్న చారిత్రిక ఘటనలకు ఎటువంటి ఆధారాలూ లేవు సరికదా వాళ్ళు చెప్పేది వాస్తవం కాదు అని నిర్ధారించడానికి కావలసినన్ని ఆధారాలు ఉన్నాయి. వాళ్ళు చెప్పేదాన్ని బట్టి వాళ్ళు ఆధునిక కాలానికి ముందు నుంచీ ఉన్న ధోరణికి, అశాస్త్రీయ భావజాలానికి ప్రతినిధులని అనుకుంటాం. కాని కేవలం ఆ కారణాన్ని ఆధారంగా చేసుకుని ప్రపంచవ్యాప్తంగా ముందుకొస్తున్న ఈ ఫాసిస్టు ఉద్యమాలను అర్థం చేసుకోలేం. ఈ తరహా శక్తులన్నీ ఇప్పుడు బూర్జువా వర్గంలోని అత్యంత శక్తివంతమైన భాగం అయిన గుత్త పెట్టుబడిదారీ వర్గపు మద్దతుతో తెగబడుతున్నాయి. ఈ గుత్త పెట్టుబడిదారీవర్గం అనేది ఆధిపత్యంలో ఉండడం ఒక ఆధునిక కాలపు ధోరణి ( తమలో తాము పోటీ పడుతూ వుండే దశ నుండి బూర్జువా వర్గం గుత్త పెట్టుబడిదారీ దశకు మార్పు చెందడం అనేది 20వ శతాబ్దపు ధోరణి అని లెనిన్ నిర్ధారించాడు). అటువంటి గుత్త పెట్టుబడిదారీ వర్గం మద్దతుతో బలపడుతున్న ఫాసిజం అనేది కూడా ఆధునిక కాలపు ధోరణి అని మనం గుర్తించాలి. అన్ని ఆధునిక సమాజాల్లోనూ ఈ ఫాసిస్టు మూకలు ఉంటూనే వచ్చాయి. ఐతే సాధారణంగా అవి సమాజపు కేంద్ర స్థానంలో కాకుండా, దాని అంచుల్లోనే ఉంటూవచ్చాయి. ఎప్పుడైతే గుత్త పెట్టుబడిదారీ వర్గం ఆ ఫాసిస్టు శక్తులకు తన ఆర్థిక సహాయాన్ని తోడు చేసిందో, తన ఆధీనంలోని మీడియాను అండగా నిలబెట్టిందో అప్పుడు మాత్రమే ఈ ఫాసిస్టు శక్తులు కేంద్ర స్థానానికి ఎగబాకాయి. అంటే బడా పెట్టుబడికి ఈ ఫాసిస్టు శక్తుల అవసరం ఎప్పుడైతే వచ్చిందో అప్పుడు మాత్రమే అవి అధికారానికి రాగలిగాయి. ఆ బడా పెట్టుబడిదారీ వర్గపు అవసరాలను నెరవేర్చడానికి ఈ ఫాసిస్టు శక్తులు ఆ వర్గంతో చేతులు కలిపి భాగస్వాములయ్యాయి. అందుచేత ఈ ఫాసిస్టు శక్తుల పాలన అంటే అది గుత్త పెట్టుబడిదారీ వర్గ పాలన అని, అందునా, అత్యంత క్రూరమైన, నిర్బంధపూరితమైన పాలన అని మనం అర్థం చేసుకోవాలి. ఆ గుత్త పెట్టుబడిదారీ వర్గంలో కూడా కొత్తగా తలెత్తిన, అత్యంత అభివృద్ధి నిరోధక స్వభావం కలిగిన, కొల్లగొట్టే ధోరణి కలిగిన భాగం యొక్క పాలన ఇది. ఫాసిస్టు రాజ్యం అంటే బహిరంగంగా ఉగ్రవాద చర్యలకు పాల్పడే నియంతృత్వం అని, అది ఫైనాన్సు పెట్టుబడి యొక్క అత్యంత అభివృద్ధి నిరోధక భాగపు నియంతృత్వం అని కొమింటర్న్ 7వ మహాసభ అధ్యక్షుడు జార్జి డిమిట్రోవ్ ప్రకటించాడు. ప్రసిద్ధి చెందిన ఆర్థికవేత్త మైకేల్ కాలెక్కీ కూడా అదే ధోరణిలో, ఫాసిస్టు పాలన అంటే బడా పెట్టుబడికి, ఫాసిస్టు శక్తులకు మధ్య ఏర్పడిన భాగస్వామ్యపు పాలన అని వర్ణించాడు. పెట్టుబడిదారీ వ్యవస్థలో సంక్షోభం తలెత్తి, బడా పెట్టుబడిదారీ వర్గపు పెత్తనానికి ముప్పు ఏర్పడిన తరుణంలో ఇటువంటి భాగస్వామ్యం అవసరం అవుతుంది. శ్రామిక ప్రజానీకాన్ని నిలువునా చీల్చి వారి దృష్టిని అప్రధానమైన అంశాల మీదకు మళ్ళించగలిగే చర్చను లేవనెత్తడం ద్వారా ఆ శ్రామిక ప్రజలు ఐక్యమై తన పెత్తనాన్ని సవాలు చేయకుండా నిరోధించడం బడా పెట్టుబడిదారీ వర్గానికి అవసరం.

# ఏఐసీసీ అబ్జర్వర్‌ల నిర్ణయానికే కట్టుబడి ఉంటాం





**- అధ్యక్షుడు ఎవరైనా అందరం కలిసి పనిచేస్తాం**

**- ఎమ్మెల్యే మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 14 (నిజం చెపుతాం)కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఎంపికలో వనపర్తి జిల్లాకు అబ్జర్వర్లు నియమింపబడ్డ వ్యక్తుల నిర్ణయానికి కట్టుబడి అధ్యక్షుడు ఎవరిని ఎన్నుకున్న తాము కలిసికట్టుగా పని చేయనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని దాక్ష లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సంఘతాన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రివర్యులు ఏఐసీసీ అబ్జర్వర్ నారాయణస్వామి, మాజీ ఎమ్మెల్సీ అలీ ఖాన్, బొజ్జ సంధ్యారెడ్డి, కోటేశ్వరరావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎంతో చక్కటి పరిపాలన చేస్తుందని పేర్కొన్నారు. భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర ఫలితంగానే మేమెంత మాకెంత అనే నినాదంతో బిసి, ఎస్సి రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా అమలుపరచుతుందని ఎమ్మెల్యే తెలిపారు. డిసిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ఎన్నిక ప్రజాస్వామ్యంగా ఉండాలని ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పరిగణంలోకి తీసుకొని సమర్థవంతుడైనటువంటి డిసిసి అధ్యక్షుని ఎన్నుకునేందుకు నేడు మానిలు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారాయణస్వామి ని కాంగ్రెస్ పార్టీ నియమించడం గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే తెలిపారు. సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీలో చిన్న చిన్న తగాదాలు ఉండడం సహజమేనని మనందరం వీటిని పరిగణలోకి తీసుకోకుండా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడమే విజన్ గా ముందుకెళ్లాలని అందుకోసం అందరం కలిసికట్టుగా పని చేయాల్సి వస్తుందని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వనపర్తి నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో నవంబర్ 30 కంటే ముందు కాంగ్రెస్ పార్టీలో ఉన్న కాంగ్రెస్ వాదులకు మాత్రమే బీఫాంలో లభిస్తాయని అందుకు స్థానిక ఎమ్మెల్యేగా తాను రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి కలిసికట్టుగా పనిచేసే ప్రతి ఒక్కరికి బీఫాంలో అందించి గెలిపించుకుంటామని ఆయన అన్నారు. అక్షింతల పార్టీ అయిన బిజెపి ప్రజలను మోసం చేస్తుందని జీఎస్టీని తగ్గించామని చెప్పేవాళ్ళు గత ఎనిమిది సంవత్సరాలుగా దోచుకున్న డబ్బును ప్రజలందకు పెంచాలని ఆయన అన్నారు. కొందరు వ్యక్తులు వనపర్తి నియోజకవర్గంలో బాకీ కార్డులు పట్టుకుని తిరుగుతున్నారని వనపర్తి నియోజకవర్గ ప్రజలకు 450 కోట్ల రూపాయలు బాకీ పడ్డ నాయకులు నేడు బాకీ కార్డులు పట్టుకొని తిరగడం సిగ్గుచేటునే ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీలో ఘన విజయం సాధించేలాగా అందరం కలిసికట్టుగా పని చేయాలని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ వనపర్తి వ్యవసాయ మార్కెట్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, గ్రంధాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, మహిళా అధ్యక్షురాలు శైలతా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం






**- శ్రీమతి వి.రజని సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 14 (నిజం చెపుతాం)విద్యార్థులు మత్తు పదార్థాలకు మరియు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లాలోని మదనాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని విద్యార్థులకు ఆర్టికల్ (14), ఆర్టికల్ (19) మరియు ఆర్టికల్ (21) యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ ఆర్టికల్స్ ను గోల్డెన్ ట్రయాంగిల్ ఆర్టికల్స్ అంటారు అని తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి లీగల్ లిటరసీ క్లబ్ ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా మహిళలకు, చిన్నపిల్లలకు, షెడ్యూల్ ట్రైబ్స్, షెడ్యూల్ క్యాస్ట్, వయోవృద్ధులకు, మతి స్థిమితం లేని వారికి, సామూహిక విపత్తు మరియు మానవ అక్రమ రవాణా బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలియజేశారు. మరియు బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమాలలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, సీనియర్ న్యాయవాది అశోక్ గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రేణుక, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రిని సన్మానించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 14 (నిజం చెపుతాం)పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి ఏఐసీసీ అబ్జర్వర్ నారాయణస్వామి వనపర్తి వచ్చిన సందర్భంగా పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం శాలువల తో సన్మానించినా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ పరిధిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు,సింగిల్ విండో అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు,వనపర్తి పట్టణ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైతం ఆయనకు



శాలువాలను, పుష్ప కుర్చీలను ఇచ్చి సత్కరించారు. అనంతరం



ఎమ్మెల్యే వారితో ప్రత్యేకంగా సమావేశము పలు అంశాలపై చర్చించారు.

# పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రిని కలిసిన ఎన్ఎస్యుఐ నాయకులు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 14 (నిజం చెపుతాం) సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం కి వనపర్తి జిల్లా కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు అబ్జర్వర్, పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి. నారాయణస్వామి గారు వనపర్తికి వచ్చిన సందర్భంగా వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ నాయకులు అందరూ కలిసి వారికి ఫ్లవర్ బోక్వెట్ ,శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికిన ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు బి శ్రీకాంత్ , గంధం కుమార సంగక్కర , పవన్ , భాను , అనిల్ ,అశోక్ యాదవ్ , శివ , శ్రీకాంత్ చారి , దిలీప్ పాల్గొన్నారు .





# టిల్లుని మరిపించే సినిమా తెలుసు కదా



సిద్దు జొన్నలగడ్డ, శ్రీనిధిశెట్టి, రాశి ఖన్నా నటిస్తున్న ముక్కోణ ప్రేమకథా చిత్రం 'తెలుసు కదా'. ప్రముఖ స్టలిస్ట్ నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మించిన ఈ సినిమా ట్రైలర్ సోమవారం విడుదలైంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సిద్దూ మాట్లాడుతూ.. "ట్రైలర్‌లో ఏం చూసారో సినిమాలో కూడా అదే క్యారెక్టర్, టోన్ కనిపిస్తుంది. టిల్లు లాంటి క్యారెక్టర్ నుంచి బయటికి రావాలంటే ఇలాంటి సినిమాలు చేయాలి. టిల్లు ఇన్నోసెంట్. బట్ 'తెలుసు కదా' అలా కాదు. ఇంటెలిజెంట్ క్యారెక్టర్. వరుణ్ పాత్ర చాలా వినోదాత్మకంగా ఉంటుంది. ఇది యువతకు, కుటుంబ ప్రేక్షకులకు నచ్చే సినిమా" అన్నారు. కథానాయిక రాశిఖన్నా మాట్లాడుతూ.. "ఇదొక రాడికల్ సినిమా అవుతుంది. ఈ సినిమా చూసిన తర్వాత టిల్లుని మరిచిపోతారు. అంత నమ్మకం ఉంది" అని చెప్పింది. మరో కథానాయకి శ్రీనిధిశెట్టి మాట్లాడుతూ.. "ట్రైలర్ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది.

## ఆ సీన్స్ కోసం రాత్రంతా..

ప్రదీప్ రంగనాథన్, మమిత బైజు జంటగా నటించిన చిత్రం 'డ్యూడ్'. మైత్రీమూవీమేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తీశ్వరన్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. ఇందులో శరత్‌కుమార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా సాంగ్స్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా కథానాయకి మమిత సినిమా విశేషాలను విలేకరులతో పంచుకున్నారు. "-డ్యూడ్'లో నా పాత్రకు చాలా ప్రాధాన్యం ఉంది.ఇప్పటివరకూ 'కురల్' లాంటి పాత్ర చేయలేదు.. చాలా హానెస్ట్ క్యారెక్టర్. -ఈ సినిమాలో కొన్ని భావోద్వేగ సన్నివేశాలు నాకు సవాలుగా అనిపించాయి.


# నన్ను క్షమించండి: అయ్యంగార్



గాంధీ జయంతి సందర్భంగా టాలీవుడ్ నటుడు శ్రీకాంత్ అయ్యంగార్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీసిన సంగతి తెలిసిందే. గాంధీని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతోపాటు, 'మా' అధ్యక్షుడు మంచు విష్ణును కలిసి శ్రీకాంత్ సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో శ్రీకాంత్ అయ్యంగార్ సోషల్‌మీడియా వేదికగా క్షమాపణలు కోరారుతన ఇన్‌స్టా అకౌంట్‌లో పోస్ట్ చేసిన వీడియోలో "నా వ్యాఖ్యలతో ఎంతో మంది బాధపడ్డారని తెలిసింది. వారందరినీ నేను మనస్ఫూర్తిగా క్షమించమని కోరుతున్నా. స్వాతంత్ర్య పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. వారందరినీ గుర్తుంచుకోవాల్సిన బాధ్యత మనందరిది. భవిష్యత్తులో ఇలాంటి విషయాల వల్ల మన మధ్య విభేదాలు రాకుండా చూసుకుంటా. దేశాభివృద్ధిలో మనమంతా కలిసి ముందుకు సాగుదాం" అని పేర్కొన్నారు.

# ముద్దు సీన్ల గురించి ఇంట్లో చెప్పా..

'బాబు బంగారం' సినిమాలో ఓ ప్రత్యేక గీతంతో, 'ఆటాడుకుందాం.. రా' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన పంజాబీ నటి సోనమ్ బజ్వా, తన కెరీర్ తొలినాళ్లలో ఎదుర్కొన్న ఓ ఆసక్తికరమైన సంఘటనను పంచుకున్నారు. ముఖ్యంగా సినిమాల్లో ముద్దు సన్నివేశాల్లో నటించడంపై తాను పడిన సంఘర్షణ, ఆ విషయంలో తన తల్లిదండ్రులు స్పందించిన తీరు గురించి ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు."కెరీర్ ప్రారంభంలో ముద్దు సన్నివేశాలు ఉన్నాయనే కారణంతో చాలా హిందీ సినిమా ఆఫర్లను వదులుకున్నాను. ఒకవేళ అలాంటి సీన్లలో నటిస్తే పంజాబీ ప్రేక్షకులు నన్ను ఎలా చూస్తారో, ఫ్యామిలీ ఆడియన్స్ ఏమనుకుంటారో అని నాలో నేనే మథనపడేదాన్ని, ఇది కేవలం నటన అని మా కుటుంబ సభ్యులు అర్థం చేసుకుంటారా? లేదా? అనే భయం కూడా ఉండేది" అని సోనమ్ తెలిపారు.





## అట్టహాసంగా ఫిల్మ్‌ఫేర్ అవార్డుల ప్రదానం

ఫిల్మ్‌ఫేర్ అవార్డుల ప్రదానోత్సవం శనివారం అహ్మదాబాద్‌లోని కంకారియా లేక్‌లోని ఈకేఏ అరీనాలో ఎంతో అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు ప్రముఖ బాలీవుడ్ నటుడు షారుఖ్‌ఖాన్ కరణ్ జోహార్, మనీష్‌పాల్‌తో కలిసి ఆతిథ్యం ఇచ్చారు. 2024 విడుదలైన సినిమాలను ఎంపిక చేసి, వివిధ విభాగాలలో అవార్డులు అందజేశారు.ఇం దులో 'లాపతా లేడీస్' సినిమా ఏకంగా 13 క్యాటగిరీలలో అవార్డులు సొంతం చేసుకుంది. 'కిల్' మూవీ 6 అవార్డులతో మెరిసిం ది. ఉత్తమ నటుడి పురస్కారాన్ని అభిషేక్ బచ్చన్ (ఐ వాంట్ టు టాక్), కార్తీక్ ఆర్యన్ (చందు ఛాంపియన్) స్వీకరించారు. 'జిగ్రా' సినిమాకిగానూ ఉత్తమ నటి అవార్డును అలియా భట్ అందుకున్నారు.